# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 12 జనవరి 2025 | సంపుటి: 22 | సంచిక: 111 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## దేశ చరిత్రను చెరిపివేసేందుకు కుట్రలు

### సోమనాథ్ శౌర్య యాత్రలో మోదీ

- వలసవాదుల దాడుల నుంచి సోమ్‌నాథ్ ఆలయ రక్షణ కోసం
- ప్రాణాలర్పించిన వారికి గౌరవ సూచకంగా యాత్ర

2



*స్వాతంత్ర్యానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నిజమైన చరిత్రలోని హింస, ద్వేషం, ఉగ్రవాదాన్ని దాచిపెట్టి, సంపంద కోసం సోమనాథ్‌పై దాడి చేశారని చెప్పారని గుర్తు చేశారు. సర్దార్ పటేల్ సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించాలని అనుకుంటే చాలా మంది అడ్డుకున్నారని విమర్శించారు.*



### రాజకీయాలకతీతంగా పేదలకు

## ఇందిరమ్మ ఇండ్లు

- పేదలకు అండగా ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు బలోపేతం చేయాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు రామగుండంలో పర్యటించి నగరంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**- గోదావరిఖని, జనవరి 11 (నినాదం)**

11

### ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే

## సహించేది లేదు



### అణాపైసాతో సహ వసూలు చేస్తాం

- ధరణిలోని లొసుగులతో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు
- భూభారతి పోర్టల్‌లో అక్రమాలకు కళ్లెం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

## తెరపైన గుమాస్తా..

**నిరుపేదల భోజనం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన సంస్కరణకు సివిల్ సప్లై శాఖలోని కొందరు ఇంటిదొంగలే మంగలం పాడుతున్నారు. సంపాదనకోసం రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అక్రమార్కుల అవినీతిలో భాగస్వాములవుతున్నారు. రైస్ మిల్లుల పేరుతో కోట్ల ప్రభుత్వ ఖజానాను కొందరు కొల్లగొడుతుంటే అన్నీ తెలిసి అంటగాగుతున్నారు. స్టేట్ సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ బృందం రేయింబవళ్లు కష్టపడి ఈ తరహా దొంగల్ని పట్టించినా, నామమాత్రంగా స్పందించి మళ్లీ వారికే సహకరిస్తున్నారు.**

**- ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్ 11 (నినాదం):**




# మిల్లులో స్మగ్లింగ్ వ్యవస్థ

## స్టేట్ టాస్క్ ఫోర్స్ వరుస పట్టివేతలు

### అయినా ఆ 'లక్ష్మి'లో ఆగని అక్రమాలు

**సీఎం సన్నబియ్యం సంకల్పానికి.. సివిల్ సప్లై ఇంటిదొంగలు మంగలం**

**హుజూరాబాద్ లో నిరంతర రేషన్ మాఫియా.. సీఎస్ దృష్టిసారించాలని డిమాండ్**

ఫలితంగా ఈ స్మగ్లింగ్ ఒకటి రెండు రోజుల విరామం అనంతరం యధావిధిగా కొనసాగుతోంది. దీంతో సంబంధిత ఇతర శాఖల అధికారులతో పాటు ప్రజల్లోనూ సిస్టంపై నమ్మకం సన్నగిల్లుతోంది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ఓ స్మగ్లర్ సాగిస్తున్న దందా పై పరిస్థితులకు తార్కాణంగా నిలిచింది.

**సివిల్ సప్లై భాగస్వామ్యంతోనే విధ్వంసం !**

కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ బోర్నపల్లి లోని ఓ పాడుబడ్డ మిల్లులో నిరంతరం రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందనే ప్రచారముంది.కొద్దినెలల క్రితం సుమారు 320 క్వింటాళ్ల బియ్యాన్ని స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకోగా, ఇదే మిల్లుకు చెందిన సుమారు 290 క్వింటాళ్ల బియ్యాన్ని తాజాగా స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పై విధంగా లోపలా,బయటా ఇదే మిల్లుకు చెందిన వందలాది క్వింటాళ్ల రేషన్ బియ్యం తరచూ పట్టుబడుతున్నా, దందా మాత్రం ఆగటంలేదు,ఆపేందుకు సివిల్ సప్లై అధికారులు గట్టిగా ప్రయత్నంచినట్లు ఎక్కడా ఆనవాళ్లూ లేవు దీంతో సదరు శాఖ అధికారులపై పలు అనుమానాలతో కూడిన తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి.

**సీఎస్ దృష్టిసారించాలని డిమాండ్...**

ఈ ఖజానా విధ్వంసం సొంత శాఖ సివిల్ సప్లై,రెవెన్యూ,పోలీసు,విజిలెన్స్ మొదలగు నియంత్రణ అధికారుల కళ్లెదుటే బాహాటంగా జరుగుతోంది. దీన్ని బట్టి యంత్రాంగం ఎంత భ్రష్టుపట్టిందో అర్థమవుతోందని,సీఎస్ తరహా ప్రభుత్వ పెద్దలు కలుగజేసుకుని అయినా దీనికి అడ్డుకట్ట వేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



హుజురాబాద్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న పాడుబడ్డ రైస్ మిల్

**అంతా 'మనోహర'మహిమే !**

హుజూరాబాద్ బోర్నపల్లిలో శ్రీలక్ష్మీ మోడ్రన్ రైస్ మిల్ పేరుతో వినియోగంలో ఉన్న ఈ మిల్లు కథాకమామిషు పెద్ద చిదంబర రహస్యంగానే భావించవచ్చు.రమేష్ అనే గుమాస్తాను ముందుంచి సదరు మిల్లు యజమాని వ్యూహాత్మకంగా అందులో రేషన్ స్మగ్లింగ్ కొనసాగిస్తున్నాడనేదానికి అనేక నిరూపణలున్నాయి. నిజానికి సదరు మిల్లంటూ ఓటి ఉందని,అది రన్నింగ్ లో ఉందని దాని ముందుగానీ,సమీపంలోగానీ తెలిసినవారేఉండరు. సివిల్ సప్లై అధికారుల దృష్టిలో మాత్రం ఆ మిల్లు చాలా మంచి వినియోగంలో ఉన్నట్లు నిర్ధారించబడటం గమనార్హం.

## అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ తవ్వకాలు

### పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ సమీక్ష

***ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు.***

*- హైదరాబాద్, జనవరి, 11 (నినాదం)*

2



### విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై

## నేడు కీలక సమీక్ష

- మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- రెవెన్యూ శాఖ సేవలు, ఆస్తుల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం
- వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు
- సమావేశం అనంతరం సంక్రాంతికి నారావారిపల్లెకు సీఎం

2





### తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక..

## మేడారం జాతర

- ప్రపంచానికి మహా జాతరను పరిచయం చేస్తాం
- ఈ నెల 15లోగా జాతర పనులన్నీ పూర్తి చేస్తం
- రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):**

వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదని ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు...ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆ తరువాత అమ్మవార్లను దర్శించుకుని సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. మహా జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు వెచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు ఆయన మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15 వరకు పూర్తి చేయాలని

...మిగతా 3లో

### తెలంగాణలో హిందూ దేవాలయాలకు

## రక్షణ కరువు

### ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

- సఫిల్ గూడ కట్టమైసమ్మ దేవాలయ ఘటన దుండగుడ్ని కఠినంగా శిక్షించాలి
- హిందూ దేవాలయాలను, హిందువుల మనోభావాలను కాపాడాలి
- ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

2



## సంక్రాంతి ఎఫెక్ట్.. భారీగా ట్రాఫిక్ జామ్

*సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో విజయవాడ జాతీయ రహదారి కిక్కిరిసిపోతోంది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద రద్దీ రికార్డు స్థాయికి చేరుకుంది. ట్రాఫిక్ జామ్‌లను నివారించడానికి పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు.*

*- హైదరాబాద్, జనవరి, 11 (నినాదం)*

2



### మేడారానికి ముందు

## ఎములాడ పోవాల్సిందే



- పలు దేవాలయాల్లో దైవదర్శనాలు
- తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ
- ఇప్పటికీ పాటిస్తున్న భక్తులు

2

### ఐదేళ్ల అవినీతి అధ్యాయం 3

# చెత్త.. మురుగుతో సావాసం!

### పందులు కుక్కల స్వైర విహారం

నాలుగేళ్లలో రూ 7 కోట్ల హరితహారం .. మొక్కలు లేవు.. లెక్కలు లేవు



2

*జగిత్యాల మున్సిపాలిటీ పట్టణ ప్రజలు గత ఐదేళ్ల కౌన్సిల్ పాలనలో చెత్త మురికితో సావాసం చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చువుతున్న పట్టణ పౌరుడికి ప్రయోజనం వో నగూరడం లేదు. ప్రతి సంవత్సరం హరితహారం పేరుతో రూ కోటికి పైగా ఖర్చు చేస్తూ మొక్కలు నాటారు. మొక్క పెరగలేదు.. చెట్టు నీడనివ్వ లేదు. ఖాళీ కుండీలు హరితహారం పథకాన్ని అవహేళన చేస్తున్నాయి.*

***- జగిత్యాల ప్రతినిధి జనవరి 11 నినాదం***





# బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో విజయం

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం)**

బూత్ అనేది భారతీయ జనతా పార్టీకి మూలబలమని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో ఘనవిజయం సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కార్యశాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన బూత్‌లో ఓటర్లతో నిరంతరం సంబంధం కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరేలా బూత్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీల నిర్మాణం, ఓటర్ లిస్ట్ పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ జిల్లా కార్యశాల కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బూత్ నిర్మాణ అభియాన్‌ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కల్పన, కో కన్వీనర్ దాసరాజుల ప్రవీణ్, బచ్చురాములు, జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కోశాధికారి, ఆఫీస్ సెక్రటరీ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ తవ్వకాలు

తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు.

# విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై నేడు కీలక సమీక్ష

**అమరావతి, జనవరి, 11 (నినాదం):**

రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం నాడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు కూడా వర్చువల్ విధానంలో హాజరు కానున్నారు. సమావేశం ప్రారంభంలో, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), 2047 విజన్‌లోని 10 సూత్రాలపై అధికారులు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం ఆదాయార్జన మార్గాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల పురోగతి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, ఫైళ్ల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై సీఎం సమీక్ష జరుపుతారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ పనితీరుపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూముల సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రజల ఆస్తులకు పటిష్ఠ భద్రత కల్పించే విధానంపైనా చర్చిస్తారు. వీటితో పాటు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' పథకంపై కూడా సమీక్షించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం, సాయంత్రం సీఎం చంద్రబాబు సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం నారావారిపల్లెకు బయలుదేరి వెళతారు.

# దేశ చరిత్రను చెరిపివేసేందుకు కుట్రలు

మొదటి పేజీ తరువాయి

వెయ్యేళ్ల క్రితం దురాక్రమణదారులు ఈ ప్రాంతాన్ని సొంతం చేసుకున్నామని భావించారని, కానీ నేటికీ ఆలయంపై జెండా ఎగురుతుందన్నారు. ఇదే భారత శక్తి సామర్థ్యాలను, బలాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో నిర్వహించిన స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**డమరుకం మోగించిన మోదీ- సోమనాథ్ శౌర్య యాత్రలో ప్రధాని**

అంతకుముందు సోమ్‌నాథ్‌లో స్వాభిమాన్ పర్వ్‌లో భాగంగా నిర్వహించిన శౌర్య యాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పూలతో అలంకరించిన వాహనంలో యాత్రలో పాల్గొన్న ఆయన, మధ్యలో డమరుకం మోగించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సింఘ్వీ పాల్గొన్నారు. యాత్ర తర్వాత సోమ్‌నాథ్ ఆలయానికి చేరుకున్న ప్రధాని మోదీ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. వలసవాదుల దాడుల నుంచి సోమ్‌నాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వారికి గౌరవ సూచకంగా ఈ యాత్రను చేపట్టారు. శౌర్యం, త్యాగానికి ప్రతీకగా 108 అశ్వాలతో ఊరేగింపు నిర్వహించారు. దాదాపు కిలోమీటరు మేర సాగిన ఈ యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనగా, హరహర మహాదేవ్ నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.





**3వేల డ్రోన్లతో షో**

అంతకుముందు గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన భాగంగా శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సోమనాథ్ చేరుకున్నారు.
సోమనాథ్‌లోని మహాదేవుడి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ప్రధానికి ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు మోదీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం శనివారం సాయంత్రం 'ఓంకార్ మంత్ర' సామూహిక ఆలాపనలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 3,000 డ్రోన్లతో నిర్వహించిన షోను ఆయన తిలకించారు. ఇందులో ఆలయ చారిత్రక ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించారు. "మన సాంస్కృతిక వారసత్వ ధైర్యసాహసాలకు ప్రతీక అయిన సోమనాథ్‌లో స్వాభిమాన్ పర్వ్ సందర్భంగా ఉండటాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నా. 1026లో సోమనాథ్‌పై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన ఈ సందర్భాన్ని దేశమంతా కలిసి స్మరించుకుంటోంది. ఇక్కడి ప్రజల స్వాగతానికి కృతజ్ఞతలు" అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు

# ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జనవరి, 11 (నినాదం):**

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన మంత్రి పొంగులేటి రాష్ట్రంలోని జనగాం తదితర ప్రాంతాల్లో బయటపడిన స్టాంప్ డ్యూటీ సొమ్ము చెల్లింపుల్లో అక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై ఆడిట్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీలలో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3000 లోపాలు రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని తప్పకుండా రికవరీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన ఆడిటింగ్. లో భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్మును పక్కదారి పట్టిన విషయాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకొని కొందరు అక్రమాలకు పాల్పడిన ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌లో ఆడిటింగ్ విధానం లేకపోవడమే ఇలాంటి అక్రమాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి, లోతైన విచారణ జరిపించి బాధ్యులెవరో తేల్చి చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. అక్రమాల్లో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందా లేదా అన్న అంశంపై కూడా లోతైన విచారణ జరపాలని, ఎవరైనా తప్పు చేసినట్టు తేలితే ఎంత పెద్దవారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన నాటి నుంచి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని లావాదేవీలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్రభుత్వానికి రావలసిన ఒక్క పైసా సొమ్ము దుర్వినియోగం చేసినా సహించేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల సొమ్ముతో ఆడుకున్న వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటి అక్రమాలకు ఇకపై తావు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.



# 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం

## కొనసాగుతున్న కౌంట్ డౌన్

**శ్రీహరికోట, (నినాదం):**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జనవరి 12వ తేదీ ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు సంబంధించిన 22.5 గంటల కౌంట్‌డౌన్ ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు మొదలైంది. 'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్' రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# సంక్రాంతి ఎఫెక్ట్.. భారీగా ట్రాఫిక్ జామ్

విజయవాడ జాతీయ రహదారిపై వాహన రద్దీ భారీగా పెరిగింది. సంక్రాంతి పండుగకు ముందు శనివారం, ఆదివారం రావడంతో హైదరాబాద్‌లో నివసించే ప్రజలు తమ స్వగ్రామాల బాట పట్టారు. ఒకే సమయంలో వాహనాలు వేల సంఖ్యలో తరలిరావడంతో యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు అర కిలోమీటరు మేర నిలిచిపోయాయి. ఒక దశలో ట్రాఫిక్ కిలోమీటరు మేర నిలిచిపోయింది. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నప్పటికీ వాహనాలు పరిమితికి మించి రావడం, కొన్ని వాహనాల ఫాస్టాగ్‌లు స్కాన్ కాకపోవడంతోనే కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయని టోల్ ప్లాజా నిర్వాహకులు, పోలీసులు చెబుతున్నారు. రాచకొండ పోలీసులు, జీఎంఆర్ టోల్‌గేట్ సిబ్బంది వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ వద్ద ఫాస్టాగ్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టోల్ చెల్లింపులు సక్రమంగా జరగకపోవడంతో వాహనాలు నిలిచిపోయి, రద్దీ మరింత పెరిగింది. మరోవైపు జాతీయ రహదారి-65 పై వాహనాల జాతర కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో వాహనాల సంఖ్య పెరగడంతో రహదారి బ్లాక్ స్పాట్స్ వద్ద జాగ్రత్త చర్యలు కనిపించకపోవడం వాహనదారులను ఆందోళనకు గురి చేసింది. టోల్ ప్లాజా వద్ద ఆలస్యం, ఫాస్టాగ్ సమస్యలు, రహదారి బ్లాక్ స్పాట్స్ వద్ద జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మేడారానికి ముందు ఎములాడ పోవాల్సిందే







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

మేడారం మహా జాతరకు ముందు భక్తులు తమ మొక్కులను చెల్లించేందుకు పలు దేవాలయాల్లో దైవ దర్శనాలు చేసుకుంటారు. తరతరాలుగా అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని భక్తులు ఇప్పటికీ పాటిస్తున్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర సమీపించడంతో భక్తులు పలు ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో దైవ దర్శనాలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎములాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి, బద్ది పోచమ్మ, కొండగట్టులో ఆంజనేయ స్వామి, ధర్మపురిలో శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి, కొమురవెల్లిలో మల్లన్నలను దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు. అనంతరమే భక్తులు మేడారం బాట పడుతారు.

**మహాజాతరకు ముందు బద్ది పోచమ్మ బోనం తప్పని సరి..!**

ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో జరిగే మేడారం మహాజాతరకు ముందుగానే భక్తులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించునేందుకు వెళ్లే ముందు ఇంటి వద్ద బద్దిపోచమ్మ బోనాన్ని యాటపోతు లేక నాటుకోడితో చేసుకుంటారు. ఇంటివద్ద బోనం చేసుకోని భక్తులు వేములవాడలోనే రాజన్న దర్శనం తరువాత బోనం మొక్కులు తీర్చుకుంటారు. అనంతరంమేడారంలో ఆదివాసీ దేవతలకు భక్తులు మేక (యాటపోతు) నాటు కోడి బలి ఇస్తారు. అయితే లక్షలాది మంది భక్తులు మేడారంలో వనదేవతలకు ముందస్తు మొక్కులను చెల్లిస్తున్నారు.

**ఎములాడ దర్శనం తరువాతనే అన్ని..!**

ఎములాడ రాజన్న దర్శనం అనంతరమే భక్తులు పలు దేవాలయాల్లో మొక్కులు సమర్పిస్తారు. తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆనవాయితీని చాలా మంది భక్తులు ఇప్పటికి పాటిస్తున్నారు. ఎంతటి పేద కుటుంబాలైన ఈ పద్దతిని అనుసరిస్తున్నారు. అయితే భక్తులకు నాలుగైదు దేవాలయాలు తిరగడం భారంగానే ఉంది. ఒక వైపు ప్రైవేటు వాహనాల కిరాయిలు పెరగడంతో భక్తులు జాతరలు తిరగడం భారంగా మారింది. ఏది ఏమైనా కోరిన కోర్కెలు తీర్చే దైవతలను కొలవడం మాత్రం ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. తమ సంప్రదాయాలను పాటిస్తున్నారు.

# తెలంగాణలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువు

**హైదరాబాద్, జనవరి, 11 (నినాదం):**

మల్కాజిగిరి పరిధిలోని సఫిల్ గూడ శ్రీశ్రీశ్రీ విజయదుర్గ కట్టమైసమ్మ ఆలయంలో శనివారం రాత్రి వికృత చేష్టలకు పాల్పడి హిందూదేవాలయాలు,హిందువుల మత ఆచారాలను కించపరిచేలా వ్యవహరించిన ఓ దుండగుడి చర్యలపై బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. ఆదివారం కట్టమైసమ్మ ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఈఘటనకు నిరసనగా ఆర్ఎస్ఎస్, బిజెవైఎం, బిజెపిలతో పాటు పలు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు చేపట్టిన ధర్నా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ " కట్టమైసమ్మ దేవాలయంలో జరిగిన సంఘటనపై పోలీసు యంత్రాంగం తూతూమంత్రంగా చర్యలు చేపట్టడం గర్హనీయం.. ఇదిపూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు.

"ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం అయోధ్యలో రామాలయం నిర్మాణం, సోమనాథ్ ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటే మరోవైపు తెలంగాణలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికే ఒక ప్లాన్ ప్రకారమే ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో పలు దేవాలయాల్లో దుండగులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయని" ఆరోపించారు.



గత ఏడాది అక్టోబర్ 12న నాంపల్లిలోని దుర్గామాత గుడి, అక్టోబర్ 14న సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మగుడి, అక్టోబర్ 16న సదాశివపేటలోని గణేషుడి విగ్రహంపై దాడి జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 100 దేవాలయాలకు పైగా దాడులు జరిగాయని , ఇప్పటికైనా ఆలయాల పరిరక్షణపై తక్షణమే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టమైసమ్మ దేవాలయంలో ఈ ఘటనకు పాల్పడిన దుండగుడ్ని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని,లేకపోతే హిందూ సమాజం అంతా ఏకమై ఒక్కొక్కరు ధర్మ పరిరక్షణ సైనికుడిగా అవతరించి హిందూ దేవాలయాలను, సంప్రదాయాచారాలను కాపాడుకుంటామని ఆయన హెచ్చరించారు..

# ఐదేళ్ల అవినీతి అధ్యాయం 3 చెత్త , మురుగుతో సావాసం!







మున్సిపాలిటీలో 48 వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం వాటిని 50 వార్డులకు పెంచారు. పట్టణ రోడ్లు దుమ్ము చెత్తతో అసహనాన్ని తెప్పిస్తున్నాయి. పట్టణ శివారు వార్డులలో మురుగు కాలువలు శుభ్రం లేక దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. తాగునీటి పైపులు లీకై పట్టణ ప్రజలను అనారోగ్య పైపు నెడుతున్నాయి . ఇవన్నీ ప్రతిరోజు కండ్ల ముందు కనిపిస్తున్న దృశ్యాలు. కోట్లు ఖర్చు చేసి సిసి రోడ్లు వేసిన వాహనాలు కొనుగోలు చేసిన అవి కేవలం అధికారులకు ప్రజాప్రతినిధులకు కమిషన్ల రూపంలో ఉపయోగపడుతున్నాయనే తప్ప పట్టణ పౌరుడికి సేవ చేయడంలో విఫలమవుతున్నాయి. జగిత్యాల మున్సిపాలిటీలో 46 చెత్త మోసుకెళ్లే ఆటోలు 19 ట్రాక్టర్లు 2 బ్లేడ్ ట్రాక్టర్లు 1 జెసిబి 1 డంపర్ 1 టిప్పర్ 1 డోజర్ 1 స్వీప్యింగ్ మిషన్ మొత్తం 73 వాహనాలు ఉన్నాయి. ఇవన్నీ ప్రతి ఉదయం పట్టణంలోని 48 వార్డులలో చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలి. దాదాపు 256 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండగా మరో 43 మంది పెర్మనెంట్ పారిశుధ్య కార్మికులు ఉన్నారు అంటే మొత్తం 300 పైగా పరిశుద్ధ కార్మికులు పనిచేస్తున్నారు. వీరి పైన సానిటేషన్ ఇన్స్పెక్టర్ జవాన్లు తదితరులు పనిచేస్తున్నారు జాబితా ఘనంగా ఉన్న దుర్వాసన చెత్తాచెదారము పందుల స్వైర విహార తో పట్టణ ప్రజల జీవితం నడుస్తోంది. ఎందుకీ దౌర్భాగ్యం. ఎక్కడుంది లోపం.?



**గజ్జి కుక్కల స్వైర విహారం.**

గత ఆరు నెలల క్రితం మున్సిపల్ సొమ్ము రూ 75 లక్షలు ఖర్చు చేసి పట్టణంలోని కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయిస్తామని ఓ బృహత్ కార్యక్రమాన్ని ముంగటేసుకున్నారు. కానీ 75 లక్షల సొమ్ము ఖర్చు అయింది. కుక్కలకు మందు వికటించింది ఏమో కానీ పట్టణ మొత్తం గజ్జి కుక్కలతో నిండిపోయింది. పందులు గజ్జి కుక్కలు ఒకటిపై ఒకటి పడి కొట్లాడుతూ మనుషులపై పడడంతో గాయాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. కుక్కలను పట్టించుకునే దిక్కు దివానం లేదు. ఇవన్నీ వదిలేసి కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అంటూ ఓ ప్రెస్ నోట్ పంపిస్తారు. మున్సిపల్ను గాడిలో పెట్టి పట్టణ పౌరుడికి సేవలందించాల్సిన వ్యవహారాన్ని చక్కదిద్దాల్సిన స్థానంలో ఉండే ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. లక్షల్లో జీతాలు మేస్తున్న పట్టణం శుభ్రంగా ఉండలేదని అనేకసార్లు మాజీ కౌన్సిలర్లు అధికారులకు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చి విసిగి వేసారి పోయారు. పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పైప్లైన్లు ప్రతి వార్డులో లీకేజీల దర్శనమిస్తున్నాయి. మరమ్మత్తు చేయాల్సిన విభాగం అటువైపు కన్నెత్తి చూడండి. మురుగునీరు మంచినీరు కలిసి పట్టణ పౌరుడి గొంతులోకి వెళ్తున్నాయి. ఆరోగ్యం బారినపడి ఖర్చుల పాలవుతున్నారు. వీటన్నింటినీ పర్యవేక్షించాల్సిన ఎమ్మెల్యే మున్సిపల్ క అవినీతి క్యాన్సర్ వచ్చిందని మైకుల ముందు మాట్లాడడం కొసమెరుపు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## గుడిమల్కాపూర్ మార్కెట్ అక్రమాలపై కోదండ రెడ్డి ఆగ్రహం



**రాజేంద్రనగర్, జనవరి11 నినాదం :** గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్‌లో కొనసాగుతున్న అక్రమాలు, అవినీతి అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ఉ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులకు కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, నీడ, మరుగుదొడ్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. లైసెన్సులు స్థానిక రైతులకు కాకుండా మధ్యవర్తు లకు, బయటి వ్యక్తులకు ఇవ్వడం వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరుగు తుందని పేర్కొంటూ, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఎలాంటి అక్రమాలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ , గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు బి. దుర్గ ప్రసాద్ , యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకొని పేద ప్రజలు లబ్ధి పొందాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి11 (నినాదం) :** ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకుని పేద ప్రజలు లబ్ధి పొందాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం సర్కిల్ నాచారం డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ లో భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం వలన పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కాలనీ అసోసియేషన్లు, యువజన సంఘాలు, ప్రైవేటు ఆసుపత్రులు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను పేద ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, టేకులపల్లి రామచందర్, కాలని వాసులు చెంచారం కృష్ణారెడ్డి, సత్యనారాయణ రావు, వినోద కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



### పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 'ఇ' బ్లాక్, 5వ అంతస్తు, 105, సూర్య టవర్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
టెలిఫోన్ నెం. 040-27897743, 27897744, 27815895, ఇ-మెయిల్: info@pankajpolymers.com,
వెబ్‌సైట్: www.pankajpolymers.com, CIN: L24134TG1992PLCO14419 (రూ. లక్షలలో)

**31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశము**

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 31.12.2025 (ఆడిట్‌కానివి) | 30.09.2025 (ఆడిట్‌కానివి) | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 31.12.2025 (ఆడిట్‌కానివి) | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 31.03.2025 ఆడిట్‌అయినవి |
| మొత్తం ఆదాయం | 19.14 | 257.29 | 52.69 | 341.41 | 122.06 | 227.36 |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్నుకు పూర్వము మరియు మినహాయించిన ఐటమ్స్) | 2.09 | 212.05 | (0.36) | 202.77 | (12.52) | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 2.09 | 212.05 | (0.36) | 202.77 | (12.52) | (13.54) |
| ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన ఐటమ్స్ తర్వాత) | 2.09 | 225.07 | (0.29) | 209.85 | (12.00) | (12.94) |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/నష్టం పన్ను తర్వాత మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తర్వాత కలిగివుంటాయి) | 2.08 | 225.07 | (0.29) | 209.84 | (12.00) | (12.94) |
| ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 | 554.39 |
| ఇతర ఈక్విటీ | | | | | | 537.77 |
| ప్రస్తుతకాలమునకు ఒక్కో వాటాకు ఆదాయములు (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) -బేసిక్ & డైల్యూటెడ్: (రూ. లలో) | 0.04 | 4.06 | (0.01) | 3.79 | (0.22) | (0.23) |

**గమనికలు:**
1. 31 డిసెంబర్, 2025తో ముగిసిన పైన తెలిపిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిటర్ లిమిటెడ్ రివ్యూ రిపోర్ట్‌తో పాటు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pankajpolymers.com వద్ద కూడా లభ్యమగును.
2. 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన మరియు 10 జనవరి, 2026న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్‌ల బోర్డ్‌చే ఆమోదించబడినవి. పై ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం కంపెనీ యొక్క చట్టబద్ద ఆడిటర్లచే సమీక్షించబడినవి.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 10-01-2026

ఫలితాలను వీక్షించదానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

పంకజ్ పాలీమర్స్ లిమిటెడ్ తరపున
పంకజ్ గోయెల్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00010059


## భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**ఉచిత వైద్య శిబిరాలు స్థానికులు సద్వినియోగం చేసుకోవాలి**
**మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మురళీ యాదవ్**





**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 295 డివిజన్ భౌరంపేట్ లోని ఇందిరమ్మ కాలనీ లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భౌరంపేట్ డివిజన్ నాయకులు మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళీ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాంప్ ని ఆరంభించారు. ఈ క్యాంప్ లో బీపీ, షుగరు, స్త్రీలకు మమోగ్రఫీ, పాప్ స్మియర్, నోరు,గొంతు,దంతాలకు ఉచితంగా పరీక్షలు చేసి చికిత్స చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదల కొరకై లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ మన దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలను ఉచితంగా అందిస్తుందని, ఇప్పటివరకు అనేక ప్రదేశాలలో హెల్త్ క్యాంప్ లను నిర్వహించి ఎన్నో రకాల వైద్య సేవలను అందించిందని అన్నారు. వారి సేవలు ఇలాగే నిరంతరాయంగా కొనసాగాలని ఆశా భావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జీవి.రమణ రెడ్డి, వై. వెంకట్ రెడ్డి, యు వి కె. రాజు, నాగ మల్లేశ్వర్ రావు, రామి రెడ్డి, కంజర్ల రాజు, జి. గాయత్రి, కాలనీ నాయకులు కామేశ్వరరావు, విఠల్, గోపాల్, బాబీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతికి ప్రతీక సంక్రాంతి పండుగ

**అల్వాల్, జనవరి 11(నినాదం):** సంక్రాంతి కేవలం పండుగ మాత్రమే కాకుండా తెలుగు సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని బిజెపి రాష్ట్ర మోర్చా పబ్లిక్ సిటీ సెక్రెటరీ మోయి సుజాత ఉన్నారు. సంక్రాంతి సందర్భంగా పేద ప్రజలకు చీరలు.టిఫిన్ బాక్స్ లు. లుంగీలు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడు తూ పిల్లలలో తెలుగు సంప్రదాయ నృత్య లపై ఆసక్తిని పెంచేం దుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, వెంకటేష్, వినయ్, శేఖర్, గోపి, శాస్త్రి, ప్రదీప్, ఆంజనేయులు, యుగంధర్, నవీన్, బి శ్రీనివాస్, గణేష్, కవిత, ఉష, రంజిత, సురేఖ, పాల్గొన్నారు



## స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో యువతకు స్ఫూర్తినిచ్చిన నేతృత్వం

**తెలంగాణ వాలీబాల్ కెప్టెన్ నిఖిల్‌కు ఘన సత్కారం**



**కీసర, ఘట్కేసర్‌సర్కిల్, జనవరి11 (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్, డివిజన్ పరిధిలోని గురుకుల్ కళాశాలలో స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని స్వామి వివేకానంద జయంతి ఉత్సవ సమితి కన్వీనర్ హనుమాన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరిపెల్లిగూడ గ్రామానికి చెందిన నిఖిల్ తెలంగాణ వాలీబాల్ జట్టు కెప్టెన్‌గా ఎంపికైన సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన యువకులు క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో తెలంగాణను ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, లక్ష్యసాధన వంటి విలువలను నిఖిల్ తన క్రీడా జీవితంలో ప్రతిబింబిస్తున్నాడని కొనియాడారు. క్రీడల్లో రాణించే యువతకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్వామి వివేకానంద ఆలోచనలను సమాజానికి మరింత దగ్గర చేసే విధంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ బచ్చు నాగేష్, సోమసాని రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభా రెడ్డి, జిల్లా కార్యదర్శి గొంగళ్ళ బాలేష్, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మాజీ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, నవత జర్నలిస్ట్, సీనియర్ నాయకుడు ఎదగని శ్రీరాములు, మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ రావు, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, యేస్పాల్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు ఫజల్ మృతి పట్ల ప్రెస్‌క్లబ్ సంతాపం



**ధర్మపురి ప్రతినిధి.జనవరి 11 ( నినాదం) :** సీనియర్ జర్నలిస్టు ఫజల్ ఉల్ రహ్మాన్ (65) అకాల మృతి పట్ల తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔజీ) ఐజేయు అనుబంధ – ధర్మపురి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు. ఆదివారం సాయంత్రం స్థానిక నంది చౌక్ వద్ద కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఫజల్ సమాజానికి అండగా ఎలా నిలిచారో గుర్తు చేసుకున్నారు. జర్నలిస్టుల నైతిక విలువలు కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలిచిన ఫజల్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటని ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డా. మధు మహదేవ్ అన్నారు. టియూడబ్యూజే రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జె. సురేందర్ మాట్లాడుతూ ఫజల్ ఆంధ్రప్రభ, ఆంధ్ర జ్యోతి, సాక్షి, దిశ తదితర పత్రికలలో వివిధ హోదాల్లో దాదాపు 38 సంవత్సరాలకు పైగా పనిచేసారని , హైదరాబాద్ కేంద్రంగా 'ప్రతిపక్షం' డిజిటల్ దినపత్రికను నిర్వహిస్తున్న ఫజల్ హఠాత్తుగా క్యాన్సర్ వ్యాధి కారణంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని సంతాపం వ్యక్తం చేశారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీయుడబ్ల్యూజే కు, ప్రత్యేక రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే సంఘాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరనీయమని గుర్తు చేసుకున్నారు. హుస్నాబాద్కు చెందిన ఫజల్ రహమాన్ జర్నలిజాన్ని వృత్తిగా మాత్రమే కాక ప్రజాసేవగా భావించిన ఆయన ప్రయాణం గ్రామీణ తెలంగాణ సామాజిక చరిత్రకు అద్దం పడుతుంది. అధికార కేంద్రాలకు దూరంగా, పల్లె బాటలపై తిరుగుతూ ప్రజల బాధలు, ఆశలు, ఆకాంక్షలను నిక్కచ్చిగా వెలుగులోకి తీసుకువచ్చిన పాత్రికేయుడిగా ఫజల్ రెహమాన్ గుర్తింపు పొందారని సీనియర్ జర్నలిస్టు కాలమిస్ట్ సంగనభట్ల రామకృష్టయ్య గుర్తు చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యలు, పంట నష్టాలు, ఎరువుల కొరత వంటి అంశాలపై ఆయన రాసిన కథనాలు అప్పట్లో విస్తృత చర్చకు దారి తీశాయి. అధికార యంత్రాంగం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఫజల్ రెహమాన్ జీవిత చివరి దశ ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుందని జర్నలిజం అనేది పదవుల కోసం కాదు, ప్రజల కోసం అన్న సిద్ధాంతాన్ని ఆయన చివరి శ్వాస వరకూ ఆచరించారని అన్నారు. నిజం కోసం నిలబడిన ఒక జర్నలిస్ట్ జీవితం ఇలానే ముగియాలని చెప్పేలా ఆయన చివరి దశ నిలిచింది. ప్రజల గుండెల్లో ఆయన వేసిన ముద్రే ఆయనకు నిజమైన నివాళని ధర్మపురి ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు రాజేందర్ ,ప్రవీణ్, వినయ్ కుమార్, బాకి చెందు, సంపత్ పవిత్ర , సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మేడారం జాతర

**మొదటి పేజీ తరువాయి..**

అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశామని పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

**రోజుకు ఐదు లక్షల మంది వచ్చే అవకాశం.. మంత్రి సీతక్క**

మేడారం మహా జాతర సందర్భంగా ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదివారం ఒక్క రోజునే దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.

**ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి.. మంత్రి శ్రీధర్‌బాబు**

జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.

**గడువులోగా పనులు పూర్తి చేయాలి.. మంత్రి శ్రీనివాసరెడ్డి**

మేడారం మహా జాతర సందర్భంగా చేపట్లిన ఆర్అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం, క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. దేవాలయ పరిసరాల్లో ల్యాండ్ స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పారిశుద్ధ్య పనులపై డీపీఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు.

**మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష.**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు. గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మహదేవపురం చౌరస్తాలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**విగ్రహావిష్కరణ చేసిన వేముల లక్ష్మణ్, వేముల తిరుమల దేవి**



**కుత్బుల్లాపూర్, జనవరి11 (నినాదం) :** స్వాతంత్ర సమరయోధుడు పోరాట వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాదేవ పురం చౌరస్తాలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేముల లక్ష్మణ్ జాతీయ అధ్యక్షులు, వేముల తిరుమల దేవి జాతీయ మహిళా అధ్యక్షురాలు, రమేష్ రాష్ట్ర అధ్యక్షులు హాజరై ఒడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరలు రాజకీయంగా సామాజికంగా అభివృద్ధిని సాధించుటకు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. స్వాతంత్ర సమరంలో వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను వివరించి వడ్డెరలు ఓబన్నను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగమ అధ్యక్షుడు ఎస్ గోపాల్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు డి విజయరామ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, కస్తూరి బాల్ రాజు, సీనియర్ నాయకులు కమలాకర్, సీనియర్ నాయకులు దుగ్యాల ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, పీట్ల మల్లేష్, ఈ పార్వతి, బోదాసు శ్రీనివాస్, ఎస్ కే అబిద్, మురళి, గంగారాం, శ్యాంసుందర్, మహబూబ్, సునీల్ కుమార్ వర్మ, గంగన్న పంతులు, హనుమంతు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో వడ్డే ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయక మన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని, ఈ క్రమంలో ఎన్నో ఉద్యమాలలో వీరోచిత పోరాటం చేశారన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమాల ద్వారా మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి యువ క్రీడాకారుడికి
# రాష్ట్ర స్థాయిలో అవకాశం



**అశ్వాపురం,జనవరి 11:( నినాదం):** మండల పరిధిలోని.ఆమెర్ద గ్రామం(తెల్లం వారి గుంపుకు) చెందిన ఆదివాసీ ముద్దు బిడ్డ కల్లూరి దీక్షిత్ రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటుకునే అరుదైన అవకాశాన్ని సాధించాడు. గ్రామానికి చెందిన కల్లూరి నరసింహ రావు -- వెంకటలక్ష్మీ గార్ల కుమారుడైన దీక్షిత్, కిన్నరసాని సబ్ జూనియర్ స్థాయి ఖో-ఖో పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి స్టేట్ లెవెల్‌కు ఎంపికయ్యాడు.ఈ నెల 17, 18, 19 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో-ఖో పోటీల్లో దీక్షిత్ పాల్గొననున్నారు. చిన్న వయసులోనే క్రీడల్లో నైపుణ్యం సాధిస్తూ, కఠినమైన శిక్షణతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు.గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగడం ద్వారా దీక్షిత్ ఎంతోమంది యువతకు ప్రేరణగా నిలుస్తున్నాడు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి ఆదివాసీ సమాజానికి, అశ్వాపురం మండలానికి మంచి పేరు తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. దీక్షిత్‌కు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర స్థాయిలో విజయవంతంగా నిలవాలని కోరుకుంటున్నారు.

## సీతారాంపురం వద్ద రోడ్డు ప్రమాదం



**అశ్వాపురం,జనవరి 11 (నినాదం):** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం,మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు, అదే సమయంలో భద్రాచలం నుంచి అశ్వాపురం వైపు వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా, ఆటోలో ప్రయాణిస్తున్న ఒక చిన్న పాపకు చేయి విరిగినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన ఆటో గొల్లగూడెం గ్రామానికి చెందినదిగా గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా కస్తూరి రమేష్



**కోరుట్ల, జనవరి 11:** కోరుట్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాది కస్తూరి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కస్తూరి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి కోరుట్ల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా తన నియామకానికి సహకరించినందుకు కస్తూరి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల బార్ అసోసియేషన్ ఏజిపి గోనె రాజేష్ ఖన్నా, కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయంగా బలోపేతం కావాలంటే
# సంఘ ఐక్యత ఎంతో అవసరం
#### -ప్రజాప్రతినిధుల సన్మాన మహోత్సవంలో ధర్మపురి సంజయ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం)** సమాజాభివృద్ధి, రాజకీయంగా బలోపేతం కావాలంటే సంఘ ఐక్యత ఎంతో అవసరమని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. మున్నూరు కాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆదివా రం ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ నగర్ నుంచి ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ సభ్యులు, ప్రతినిధులను ఏకతాటిపైకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐకమత్యంతో ఉండి మున్నూరు కాపులా సత్తా చాటుదామని అన్నారు. స్వర్గీయ డీఎస్ ఆశయాలకు అనుగుణంగా సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని సంజయ్ స్పష్టం చేశారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని, ఏ కష్టం వచ్చినా జిల్లా కేంద్రంలో నేనున్నానని మర్చిపోవద్దన్నారు. రాజకీయంగా ఎదుగుదలకు నా వంతు సహాయ సహ కారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో 450 పైచిలుకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలవడం గొప్ప విషయమని ఇంతమందిని ఒకే వేదికపై సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో మున్నూరు కాపులతో బ్రహ్మాండంగా సభ నిర్వహించనున్నామని ధర్మపురి సంజయ్ అన్నారు.

# నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి**

**నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్**





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులతో కలిసి అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. అంతకు ముందు రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. నూతనంగా జిల్లా పాలనాధి కారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు వారు అభినందనలు తెలియజేసి, జిల్లా ప్రగతిపై కొద్దిసేపు చర్చించారు. నగరంలోని ఆయా డివిజన్లలో రూ. 60 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న అంతర్గత రోడ్లు, సీసీ డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు వినాయకనగర్ వద్ద శం కుస్థాపన చేశారు. అదేవిధంగా సుమారు రూ.6 కోట్లను వెచ్చిస్తూ అధునాతన సాంకేతికతతో ఫులాంగ్ రైతు బజార్ వద్ద ఏర్పాటు చేయదలచిన ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. నగర అభివృద్ధి కోసం మంజూరైన నిధులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. గతం లో నిధుల కేటాయింపులో వివక్ష ఉండే దని, కానీ ఇప్పుడు పార్టీలకు అతీతంగా 60 డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు కోటి రూపాయలు చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత స్వల్ప కాలంలోనే నగర ప్రగతి కోసం రూ. 500 కోట్ల పైచిలుకు నిధులు ఖర్చు చేశామని అన్నారు. నగరాన్ని ఒక 'మోడల్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని స్పష్టం చేశారు. ఇకముందు కూడా మరిన్ని నిధులు తెచ్చి నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషిని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాన్స్ కో ఎస్ఈ రాజేశ్వర్ రావు, డీ.ఈ శ్రీనివాస్, ఏ డీ.ఈ తోట రాజశేఖర్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి
# 65.07 కోట్ల నిధులు మంజూరు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, జనవరి 11:** కోరుట్ల నియోజకవర్గశీలోని వెంకటాపూర్ నుండి మాదాపూర్ వెళ్లే 5.30 కిలోమీటర్ల రోడ్డు కోసం 4 కోట్ల 65 లక్షలు, వర్షకొండ నుండి ములారాంపూర్ వెళ్లే 4.86 కిలోమీటర్ల రోడ్డు కోసం 4 కోట్ల 27 లక్షలు, మోహన్ రావు పేట నుండి మాదాపూర్ వెళ్లే 8.10 కిలోమీటర్ల 7 కోట్ల 11 లక్షల రూపాయలు కోరుట్ల నుండి మల్లాపూర్ వెళ్లే 15.80 కిలోమీటర్ల రోడ్డు కోసం 18 కోట్ల 30 లక్షల రూపాయలు కోరుట్ల నుండి రాయికల్ వెళ్లే 14.10 కిలోమీటర్ల రోడ్డు కోసం 16 కోట్ల 33 లక్షలు కోరుట్ల నుండి వేములవాడ వెళ్లే 4.5 కిలోమీటర్ల రోడ్డు కోసం 14 కోట్ల 41 లక్షల రూపాయల మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ నిధుల మంజూరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**కౌన్సిలర్ కోసం దరఖాస్తుల స్వీకరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, జనవరి 11:** కోరుట్ల మున్సిపా లిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసే దిశగా కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు సూచనతో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో కోరుట్ల పట్టణ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో కలిసి 33 వార్డుల కలిసి సుమారు 200 దరఖాస్తులను స్వీకరించామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎవరికి టికెట్ వచ్చిన సమన్వయంతో ఏకతాటిపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రాబోయే రోజుల్లో తప్పకుండా ఏదో ఒక అవకాశం కల్పిస్తామని సూచించారు.

## దశదిన కర్మల కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం, జనవరి 11 (నినాదం):** మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామకూరి వెంకన్న మామగారైన చిట్యాల రామదాసు దశదిన కర్మలకు పాల్వంచలోని వారి స్వగృహంలో హాజరై వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మల్లెల మడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, తూము వీరరాఘవులు, ఆవుల రవి, రాగం మల్లయ్య, బచ్చు వెంకటరమణ, బారాజు సంపత్, సామకూర వెంకన్న, మానాది వెంకన్న, వేముల విజయ్, బట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
# మహేష్‌కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం):** అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభు త్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమా ర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైఅర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపే దలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టా లుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన" అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిజామాబాద్ పట్టణం లోని పలు డివిజన్ నుండి వచ్చిన లబ్ధిదారులకు 26 లక్షలు 32 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి పేదవాడిని ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక గొప్ప వరమని ఆయన కొనియాడారు.గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకంగా, పైసా ఖర్చు లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఈ చెక్కులు అందుతున్నాయని ఆయన తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులను గుర్తించి సహాయం అందిస్తున్నామని చెప్పారు.

### మంత్రి తుమ్మలను కలిసిన
## డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ



**దమ్మపేట, జనవరి 11 (నినాదం):** మండల పరిధిలోని గండుగుల పల్లి లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ఆదివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో త్వరలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీలో విజయ కేతనం ఎగర వెయ్యాలని దానికి అనుగుణంగా కార్యకర్తలు నాయకులు పనిచేసే విధంగా ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. అనంతరం మంత్రి తుమ్మల ను డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగా జనార్దన్ రావు, డాక్టర్ కాపు మురళీకృష్ణ, ముల్లపాటి సీతారాముల తో పాటు సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక జాతకు ఘన స్వాగతం



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో కార్మిక--కర్షక జాతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి బీబీజీ రాంజీ పేరుతో కూలీలను మోసం చేసే చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ చట్టాన్ని ప్రైవేటీకరిం చవద్దని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో సీఐటీయూ, అఖిల భార త రైతు సంఘం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేయా లనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాత ఆరెంపుల గ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ వెంకటేశ్వ రరావు, జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, రైతు సంఘం నాయ కుడు మాదినేని రమేష్, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు డు మెరుగు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సహా యావత్తు ప్రజానీ కానికి నష్టం చేసే చట్టాలను తీసు కువస్తోందని తీవ్రంగా విమర్శిం చారు. కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# క్రీడలతో మేధస్సు పెరుగుతుంది

**రూరల్ నియోజకవర్గంలో 10 ఎకరాలతో క్రీడల స్టేడియం మంజూరు**

**ఆర్ పీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపులో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** సమయపాలనతో క్రీడలు ఆడితే యువతి, యువకుల్లో మేధస్సు పెరిగి పోటీ పరీక్షల్లో రాణించే దుకు ఎంతో దోహదం చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి అన్నా రు. డిచ్‌పల్లి మండలంలోని సిఎంసి మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో ఆర్.పి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, ఆటలు శారీరక దృఢ త్వానికి, మానసిక ప్రశాంతతకు, విజయం సాధించే దుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రికెట్ ఆటలో గెలుపు-ఓటములు సహజమని, ఓడినవారు లోపాలు తెలుసుకుని మరింత కృషితో ముందుకు సాగాలని సూచించారు. గెలిచిన వారు కూడా మరిన్ని విజయాలు సాధించేలా మెలకువలు అలవర్చుకోవా లని అన్నారు. మత్తుపదార్థాల నిర్మూలనపై రాష్ట్ర చర్యలు యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈగిల్ టీమ్ ఏర్పాటు చేసిందని, యువత క్రీడల వైపు ఆసక్తి పెంచితే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవచ్చని చెప్పారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఒలింపిక్స్‌లో తెలం గాణ యువత రాణించాలని స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన చేశారని ఎమ్మెల్యే వివ రించారు. చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ తెస్తుంటే మన రాష్ట్రం నుంచి కూడా ఒలింపిక్ లో ఆటగాళ్లు ఆడాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని తెలిపారు. ఇందుకోసం సీఎం కప్, ఇంటర్ జోన్ టోర్నమెంట్లు, పాఠశాలలు, కాలేజీల్లో గేమ్స్ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 10 ఎకరాల స్థలంలో క్రీడా స్టేడియం మంజూరు అయ్యిందని, రానున్న రోజుల్లో రూరల్ యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేలా అవకాశాలు పెరుగుతాయని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఆర్.పి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను ఎమ్మెల్యే అభినందిస్తూ యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచి క్రీడల వైపు మళ్లించడం గొప్ప సేవ అని కొనియాడారు. గెలిచిన జట్టుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఓడిన వారికి కూడా ప్రోత్సాహం తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, గంగదాస్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, పిసిసి కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పోలసాని శ్రీనివాస్ శాంసన్, రామచందర్ గౌడ్, డిచ్‌పల్లి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు వాసుబాబు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### మనం చేసిన అభివృద్ధే
# మనకు శ్రీరామ రక్షా

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**సేవా భావం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా అవకాశం ఇద్దాం**

**మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** మనం చేసిన అభివృద్ధియే మనకు శ్రీరామ రక్షా అని, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, నిత్యం ప్రజాసేవలో ఉన్న వాళ్లకు ప్రాముఖ్యత ఇస్తామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మనం చేసిన అభివృద్ధే మనల్ని గెలిపిస్తుందనిఅన్నారు. మనం చేపట్టిన రోడ్ల విస్తరణ, పార్కుల సుందరీకరణ, చెరువులదురస్తూతో ఏర్పాటు చేసుకున్న ట్యాంక్ బండ్లు, జిల్లా కలెక్టరేట్, మాతశిశు సంక్షేమ కేంద్రం, సుందరమైన అంతర్గత సీసీ రోడ్లు, నిత్యం మంచినీటిసరఫరా,టౌన్ హాల్, సమీకృత మార్కెట్ తదితర పనులు ప్రజలకు వివరించి ఓట్లుఅభ్యర్థించాలని కోరారు. రెండేండ్లలో పాలన విధ్వంసాన్ని ప్రజలకువివరించాలని ఆయన కోరారు. మళ్ళీ మనకు ప్రజలు అవకాశం ఇస్తే పెండింగ్ లోఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ఆశావాహులుఎందరున్నా కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని,ఐకమత్యంతో పని చేసి మున్సిపల్ ఎన్నికలో గులాబీ జెండా ఎగురవేసి పార్టీప్రతిష్ట పెంచాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలఇచ్చిన దాని గురించి ప్రజలకు వివరించాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు అవగాహనకల్పించాలని, సేవాభావం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా అవకాశం ఇద్దామని ఆయన పేర్కొన్నారు.పార్టీ గెలుపు కోసం శ్రమించే నాయకులను పార్టీ గుర్తిస్తుందని, మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభ్యర్థులను గెలిపించాలని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు. ప్రజల్లో మంచి పేరు, సేవాభావం కలిగిన అభ్యర్థులను నిర్ణయిద్దామని,అవకాశం రాని నాయకులకు భవిష్యత్తులో పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందని, ఎవ్వరూ కూడా నిరాశ చెందవద్దని రావుల చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకులు కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### న్యాయవాదులుగా
# ప్రజా ప్రతినిధులుగా మరింత సేవలందించాలి

**పలువురు న్యాయ వాదులు**




**ఆర్మూర్, జనవరి 11 (నినాదం) :** నిజామా బాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో గల న్యాయస్థానంలో న్యాయవాదులుగా కొనసాగుతూనే, మరో పక్క గ్రామ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన న్యాయవాదులు న్యాయవా దిగా ప్రజలకు న్యాయం చేస్తూనే గ్రామాల అభివృద్ధికి గ్రామాల ప్రజలకు మరింత సేవలందించాలని ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు వురు న్యాయవాదులైన ప్రజాప్రతినిధు లుగా ఎన్నికైన వారికి ప్రోత్సహిస్తూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ఆర్మూర్ కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ అటు తిమ్మాపూర్ గ్రామ ప్రజాప్రతినిధిగా ఎన్నికైన పుప్పల నరేష్, చెప్పు ఉప సర్పంచ్ గా సింధు చరణ్ గతంలో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిం దని, అంక్సాపూర్ వార్డ్ మెంబర్ గా మూడుసార్లు వార్డ్ మెంబర్గా గెలిచి హ్యాట్రిక్ సాధించి బట్టి మధులను ఆర్మూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, సత్కరించి, స్వీట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అని ల్‌కుమార్, మాజీ బార్ అసోసియేషన్ ఆర్మూర్ అధ్యక్షులు కృష్ణ పండిత్, తెడ్డు నరసయ్య, సంయుక్త కార్యదర్శి మద్దుల గంగారాం, కోశాధికారి చైత న్య, న్యాయవాదులు ప్రజాప్రతిని ధులుగా ఎన్నికైన వారిని సన్మానిం చడమే కాకుండా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి, ఒకపక్క న్యాయవాదిగా న్యాయం చేస్తూనే, మరో ప్రక్క గ్రామ ప్రజాప్రతినిధు లుగా గ్రామస్తులకు సేవ చేయాలని, గ్రామాల అభివృద్ధికి మరింత పాటుపడాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది, బిజెపి ప్రముఖ సీనియర్ నాయకులు బాల్కొండ నియోజ కవర్గ మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాదిగా ఎందరికో న్యా యం చేస్తున్న పుప్పల నరేష్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. నేపథ్యంలో ఈ నేపథ్యంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది భూప తిరెడ్డి ఆర్మూర్ లోని తన స్వగృహంలో న్యాయవాది అయిన, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా విజయం సాధిం చిన పుప్పల నరేష్ ను ప్రత్యేకంగా ప్రముఖ న్యాయవాది భూపతిరెడ్డి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, అభినందించి, న్యాయవాదిగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేయడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి సైతం కృషి చేయాలని అభినందిస్తూ పేర్కొన్నారు.

# తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి ఓబన్న పోరాటం

## వడ్డె ఓబన్న శౌర్యాన్ని స్మరించుకున్న సీఎం చంద్రబాబు

## ఓబన్నకు తగిన గుర్తింపునివ్వాలని వడ్డెర కులస్తుల డిమాండ్



**అమరావతి, (నినాదం):** వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర కులస్తులు ప్రత్యేకంగా జరుపుకుంటున్నారు. రేనాటి ప్రాంతంలో జన్మించిన ఓబన్న బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారు. రేనాటి పాలేగాళ్లకు, కంపెనీకి మధ్య తవర్జీ విషయంలో ఘర్షణలు ప్రారంభమైనప్పుడు ఆయన రేనాటి వీరుల పక్షాన నిలబడ్డారు. క్రమేపి బ్రిటీషర్లపై తిరుగుబాటు చేశారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి చేసిన సాయుధ పోరులో వడ్డె ఓబన్న సైన్యాధక్షుడిగా వ్యవహరించారు. వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య భూమిని పోషించారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ముఖ్య అనుచరుడిగా ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసిన ఆయనకు తగిన గుర్తింపు లభించాలని వడ్డెర కులస్తులు కోరుతున్నారు. ఆ గుర్తింపు కేవలం వడ్డెరలకే కాదని.. బడుగు బలహీవర్గాలవారందరకీ గౌరవంగా నిలుస్తుందని చెబుతున్నారు.

**త్యాగస్ఫూర్తిని గుర్తు చేద్దాం : సీఎం**
వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆయన ధైర్య సాహసాలు, శౌర్యాన్ని గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర సమరయోధుడైన వడ్డె ఓబన్న తెల్లదొరల అణచివేతకు ఎదురొడ్డి పోరాటం సాగించారని సీఎం అన్నారు. రేనాటి వీరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఓబన్న జయంతి సందర్భంగా ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని భావితరాలకు గుర్తు చేద్దామని పిలుపునిచ్చారు.

**నరసింహారెడ్డికి సైన్యానికి వెన్నుముకలా నిలిచారు : నారా లోకేశ్**
స్వాతంత్ర్య సమరయోధులు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ (ఛ్ఖుతీఖు ౡాశీఎవంష్ట్ర) నివాళులు అర్పించారు. సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారన్నారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను స్మరించుకుందామని ప్రజలను కోరారు.

# రెచ్చిపోయిన భూకబ్జాదారులు..

## అధికారులపై దాడి



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖపట్నం జిల్లాలో భూకబ్జాదారులు రెచ్చిపోయారు. తమ ఆగడాలతో స్థానికంగా కలకలం రేపారు. అధికారులపై సైతం దాడులకు తెగబడి బెంబేలెత్తించారు. పోలీసుల వివరాల ప్రకారం పెందుర్తి మండలం చింతగట్ల ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉంది. దాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేశారు. సర్వే నెంబర్ 57/1, 57/2 లో అక్రమ నిర్మాణాలను చేపట్టారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వాటిని తొలగించేందుకు అక్కడకు వెళ్లారు. జేసీబీతో అక్రమ నిర్మాణాలను తొలగించే ప్రయత్నం చేశారు. అయితే భూమిని కబ్జా చేసిన వారు ఒక్కసారిగా రెచ్చిపోయారు. రాళ్లు, కర్రలతో రెవెన్యూ అధికారులు దాడికి యత్నించారు. వారి దాడిలో జేసీబీ పాక్షికంగా ధ్వంసం అయ్యింది. కబ్జాదారుల వ్యవహారంతో వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. దీంతో రెవెన్యూ అధికారులు పరుగు లంఘించుకున్నారు. పోలీసులకు సమాచారం అందించి సహాయం కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. దాడికి పాల్పడిన నిందితులను ఎంఆర్ఓ ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# ఉద్యోగాల పేరుతో మోసం..

## మయన్మార్ చెర నుంచి బయటపడ్డ తెలుగు యువకులు



**అమరావతి, (నినాదం):** విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న మోసపూరిత హామీలతో వెళ్లి మయన్మార్ సరిహద్దుల్లో సైబర్ మాఫియా చెరలో చిక్కుకున్న పలువురు భారతీయ యువకులు సురక్షితంగా బయటపడ్డారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీసుకున్న వేగవంతమైన చర్యలతో బాధితులు సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు.

**ఏం జరిగిందంటే..**
ఉద్యోగాల పేరుతో ఏజెంట్లు కొంతమంది యువకులను విదేశాలకు తీసుకెళ్లి, అక్కడి నుంచి అక్రమంగా మయన్మార్ సరిహద్దుల్లోని సైబర్ క్రైమ్ కేంద్రాలకు తరలించారు. గదుల్లో బంధించి శారీరకంగా హింసించడమే కాకుండా, బలవంతంగా సైబర్ నేరాలకు పాల్పడేలా ఒత్తిడి చేశారు. వారి దుస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు ఈ విషయం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. బాధితుల గోడు విన్న వెంటనే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రంగంలోకి దిగారు. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జయశంకర్‌కు లేఖ రాసి, విదేశాంగ శాఖ ద్వారా మయన్మార్‌లోని యాంగాన్ భారత దౌత్య కార్యాలయాన్ని అప్రమత్తం చేశారు. స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ బాధితుల విముక్తి కోసం నిరంతరంగా పర్యవేక్షణ చేపట్టారు.

**వీడియో ద్వారా వేడుకోలు**
మయన్మార్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ యువకులు తమ కష్టాలను వీడియో రూపంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకు పంపించారు. దీనికి స్పందించిన మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసి బాధితులను మాఫియా చెర నుంచి విడిపించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా బాధితులు సురక్షితంగా ఢిల్లీ చేరుకుని, అక్కడి నుంచి తమ స్వస్థలాలకు వెళ్లారు. ఇంటికి చేరుకున్న యువకులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమను ఆదుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెకు పోదాం చలో చలో..

## నందిగామ వైజంక్షన్ వద్ద భారీగా వాహనాల రద్దీ



**నందిగామ, (నినాదం):** నేటి నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు, వీకెండ్ కలిసి రావడంతో ఉద్యోగులు సొంతవాహనాల్లో పట్టణాల నుంచి పల్లె బాట పట్టారు. ఏడాదికొకసారి వచ్చే పెద్ద పండుగ సంక్రాంతిని పేరెంట్స్, చుట్టాలందరితో కలిసి జరుపుకునేందుకు ఉత్సాహంగా వెళ్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ లోని జేబీఎస్, ఎంజీబీఎస్ బస్టాండ్లతో పాటు సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వేస్టేషన్లు ప్రయాణికుల రద్దీతో కిక్కిరిశాయి. నిన్నటితో పోలిస్తే ఈరోజు ప్రయాణికుల రద్దీ పెరిగిందని, సాయంత్రానికి రేపు, ఎల్లుండి మరింత రద్దీ ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో సైతం టికెట్లు అందుబాటులో లేకపోవడంతో.. ఎలాగైనా సరే ఊరువెళ్లాలని దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్ల వద్ద ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. మరోవైపు పంతంగి, కీసర టోల్ ప్లాజాల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ దర్శనమిస్తోంది. విజయవాడ – హైదరాబాద్ నేషనల్ హైవేపై వాహనాలు బారులు తీరాయి. నందిగామ వై జంక్షన్ వద్ద వాహనాలు స్లోగా కదులుతున్నాయి. అండర్ పాస్ వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాలేదు. దీంతో సర్వీస్ రోడ్డుపై గుంతల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ నెలకొంది. కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద కూడా వాహనాలు బారులు తీరాయి.

**కిక్కిరిసిన హైవే 65.. ఈ రూట్ బెటర్**
పండగకు సొంతూరికి వెళ్తున్న వాహనాలతో శనివారం ఉదయం నుంచి నేషనల్ హైవే 65 కిక్కిరిసిపోయింది. చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ దర్శనమిస్తోంది. వేలాదిమంది ఒకేసారి ఊళ్లకు బయల్దేరడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీనికి తోడు హైవేపై నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. దీంతో గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే వాహనదారులు విజయవాడ హైవేకు బదులుగా నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్లాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. ఓఆర్ఆర్ నుంచి బొంగుళూరు గేట్ ఎగ్జిట్ నుంచి సాగర్ హైవేలోకి రాకుండా.. ఆయా మార్గాల్లో వెళ్తే ప్రయాణం సాఫీగా సాగుతుందంటున్నారు. ఖమ్మం, విజయవాడ వెళ్లేవారు భువనగిరి మీదుగా వెళ్లడం బెటరంటున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చని, అక్కడి నుంచి నార్కట్ పల్లి దాటితే ట్రాఫిక్ తగ్గుతుందని చెప్తున్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై మంత్రి నారాయణ క్లారిటీ



**నెల్లూరు, (నినాదం):** నెల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు విషయమై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ క్లారిటీ ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో ఆదివారం పర్యటించిన ఆయన కీలక వ్యాఖ్యలను చేశారు. నెల్లూరుకు ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు అవసరం లేదని అన్నారు. ఓఆర్ఆర్ నిర్మించడమనేది నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ చైర్మన్ ఆలోచనగా పేర్కొన్నారు. చైర్మన్ ఆలోచన సరైనదేనని అన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితుల్లో ఓఆర్ఆర్ అవసరం లేదనే చెప్పుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రకటించారు. గతంలో వాహనాలు ట్రంక్ రోడ్డు పై నుంచి హైవేకు వెళ్లేవన్నారు. తద్వారా రోడ్డు రెండు భాగాలుగా విభజించబడేదన్నారు. ఆ కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవని తెలియజేవారు. కానీ మినీ బైపాస్ ఏర్పాటు చేసిన తరువాత సమస్యకు కొంత మేర పరిష్కారం లభించిందన్నారు. దాని వల్ల ట్రంక్ రోడ్డులో ట్రాఫిక్ తగ్గిందని చెప్పారు. నాలుగు లైన్ల బైపాస్ ను ఆరు లైన్లుగా చేస్తున్నారని తెలియజేశారు. రూరల్, సిటీలో హైవేపై రెండు అండర్ పాస్ లు రానున్నాయని వెల్లడించారు. ఓఆర్ఆర్ నిర్మాణానికి రూ.2వేల కోట్లకు పైగా నిధులు అవసరం పడతాయన్నారు. రోడ్డు డిజైన్, భూ సమీకరణ ఖర్చుతో కూడుకున్న పనులన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వాటిని కొంత కాలం వాయిదా వేసుకోవడం మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ ఎజెండాలో కూడా అవుటర్ రింగ్ రోడ్డు ప్రస్తావన లేదని కుండ బద్దలుగొట్టారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తగిన చర్యలను తప్పకుండా తీసుకుంటామని ప్రకటించారు.

# సంక్రాంతి వేళ ఏపీకి వర్ష సూచన



**అమరావతి, (నినాదం):** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వాయుగుండం ప్రస్తుతం శ్రీలంక తీరాన్ని దాటి పశ్చిమ దిశగా కదులుతోందని పేర్కొంది. దీని అనుబంధ ప్రభావం వల్ల రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వాతావరణం వేగంగా మారుతోంది. ముఖ్యంగా రేపు, ఎల్లుండి దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. అక్కడక్కడా జల్లులు పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పండుగకు ముందు వస్తున్న ఈ మార్పులతో రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు ఈ వాయుగుండం ప్రభావం సంక్రాంతి పండుగ సంబరాలపై కూడా పడే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా సంక్రాంతి సమయంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కానీ ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల పండుగ వాతావరణం కొంత మందగించే అవకాశం ఉంది. ఇప్పటికే ఉత్తర గాలుల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరగగా, ఇప్పుడు వర్షాలు తోడవ్వడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ కోరింది. ముఖ్యంగా తీర ప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పండుగ కోసం ఊర్లకు వెళ్లే ప్రయాణికులు కూడా వర్ష సూచనను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఏపీలోని ఇతర జిల్లాల్లో పొడి వాతావరణం ఉన్నప్పటికీ, దక్షిణ జిల్లాల్లో మాత్రం ఈ వారం వానలు కురిసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

# లెనిన్ సెంటర్‌లో సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ



**విజయవాడ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని విజయవాడలో దివంగత నటశేఖర, సూపర్‌స్టార్ కృష స్మృత్యర్థం ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహావిష్కరణ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. నగరంలోని ప్రధాన కూడలి అయిన లెనిన్ సెంటర్‌లో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణ నటించిన క్లాసిక్ చిత్రం ‘అగ్నిపర్వతం’ విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో కృష్ణ సోదరుడు, ప్రముఖ నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరి రావుతో పాటు, కృష్ణ మనవడు జయకృష్ణ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. విజయవాడ నగరంతో కృష్ణకు ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆదిశేషగిరి రావు గుర్తు చేసుకున్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో అభిమానుల కోలాహలం మిన్నంటింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు “సూపర్‌స్టార్ కృష్ణ అమర్ రహే” అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ తన తాతగారి విగ్రహాన్ని ఇంతటి ప్రతిష్ఠాత్మక ప్రదేశంలో ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. అభిమానులు చూపిస్తున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని భావోద్వేగానికి లోనయ్యారు. త్వరలోనే హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్న జయకృష్ణను చూసి అభిమానులు సందడి చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలను, ఆయన ప్రయోగాత్మక ధోరణిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, సినీ రంగ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని కృష్ణకు ఘన నివాళులర్పించారు.

# జగదాంబ సెంటర్‌లో యువతిపై దాడి..

## మహిళల భద్రతపై బాధితురాలి ఆవేదన



**విశాఖపట్నం, (నినాదం):** విశాఖపట్నం నగరంలోని జగదాంబ సెంటర్‌లో ఓ యువతిపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. ఆఫీస్‌కు వెళ్తున్న సమయంలో అపరిచిత వ్యక్తి తనను కొట్టి, బూతులు తిట్టి వెళ్లిపోయాడని బాధిత యువతి ఆరోపించింది. ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆమె విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాధితురాలి వివరాల ప్రకారం.. ఆమె జగదాంబ జంక్షన్ నుంచి ఆఫీస్‌కు నడుచుకుంటూ వెళ్తుండగా థియేటర్ సమీపంలో ఉన్న ‘రాజాసాబ్ల సినిమా పోస్టర్‌ను ఫోటో తీసింది. తాను ప్రభాస్ అభిమానినని, అందుకే పోస్టర్‌ను చిత్రీకరించానని తెలిపింది. ఈ క్రమంలో స్వామి మాల ధరించినట్లు కనిపించిన ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చి గట్టిగా అరవడం ప్రారంభించాడని చెప్పింది. మొదట అతను సమీపంలోని ఆటో డ్రైవర్లపై అరుస్తున్నాడని భావించి పట్టించుకోలేదని పేర్కొంది. అయితే కొద్దిసేపటికి అదే వ్యక్తి వచ్చి తన చెంపపై కొట్టాడని, నోటికొచ్చిన బూతులు తిట్టి అక్కడి నుంచి వెళ్లిపోయాడని బాధితురాలు వాపోయింది. దాడిలో తన కళ్లద్దాలు విరిగిపోయాయని తెలిపింది. అసలు తనను ఎందుకు కొట్టాడో కూడా తెలియదని ఆవేదన వ్యక్తం చేసింది.

**అక్కడున్న వారు ఎవరూ స్పందించలేదు**
దాడి సమయంలో అక్కడున్న వారు ఎవరూ స్పందించలేదని, ఇది తనను మరింత బాధించిందని ఆమె కన్నీటితో చెప్పింది. అనంతరం ఆఫీస్ సహచరులకు ఫోన్ చేయగా వారు వచ్చి తనను తీసుకెళ్లారని తెలిపింది. తరువాత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా పోలీసులు స్పందించి జగదాంబ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారని, అయితే నిందితుడు దొరకలేదని పేర్కొంది. ఈ ఘటన రాష్ట్రంలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బాధితురాలు వీడియోలో వ్యాఖ్యానించింది. సాటి భారత పౌరులుగా మహిళలకు అండగా నిలవాలని, ఇలాంటి దాడులకు పాల్పడే వ్యక్తులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది.

# అర్థరాత్రి ఛేజింగ్..

## గోవులను కాపాడిన ఏపీ ఎమ్మెల్యే



**అమరావతి, (నినాదం):** గోవధపై నిషేధం ఉన్నా చట్టాల అమలులో వ్యవస్థల అలసత్వం బయటపడుతూనే ఉంది. వేలాది గోవులు అక్రమంగా కబేళాలకు తరలుతూనే ఉన్నాయి. కబేళాల్లోనే కాదు వాటిని అక్రమంగా రవాణా చేసేటప్పుడు కూడా నరకయాతనను గోవులు అనుభవిస్తున్నాయి. నిబంధనల ప్రకారం గోవులు నిలబడటాని, కూర్చోవడానికి పట్టేంత స్థలం వాహనంలో ఉండాలి.. అంతేకాకుండా వాటిని నీరు ఆహార సదుపాయం కల్పించాలి. కానీ వాటిని కూడా బేఖాతరు చేస్తున్నారు గోవులను అక్రమంగా తరలించేశారు. జంతువుల సంరక్షణ చట్టాన్ని అపహాస్యం చేసేలా ఒకే వాహనంలో పదుల సంఖ్యలో గోవులను ఇరికించి.. ఒకదానిపై ఒకటి పడేలా.. ఒకదాని కింద ఇంకొకటి తొక్కబడేలా కుక్కి తరలిస్తున్నారు. మానవత్వానికి మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. అయితే అక్కడక్కడ కొందరు మానవతా వాదులు వాటిని అక్రమ రవాణా నుంచి, కబేళాకు వెళ్లడం నుంచి రక్షించే ప్రయత్నం చేస్తుంటారు. వారి కోవలోనే తాను కూడా గోవులను రక్షించారు ఏపీలోని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వివరాల్లోకి వెళ్తే తెలంగాణ మీదుగా కడప జిల్లా పులివెందులకు గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు ఎమ్మెల్యే అఖిలప్రియ సమాచారం అందుకున్నారు. అర్థరాత్రి వేళ అందిన సమాచారంతో ఒక్కసారిగా రంగంలోకి దిగారు. జాతీయ రహదారిపై గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రక్కులను గుర్తించి వాటిని ఛేజ్ చేశారు. వాటిని రోడ్డుపైనే నిలిపి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సమక్షంలో ట్రక్కులను తెరిచి చూడగా గుండె తరక్కుపోయే దృశ్యం ఆవిష్కృతమైంది. ఒక కంటైనర్లో 70కి పైగా ఆవులను అత్యంత దయనీయ స్థితిలో రవాణా చేస్తున్న చిత్రం ఎమ్మెల్యే కంటబడింది. దీంతో ఆమె అక్రమ రవాణాదారులపై సీరియస్ అయ్యారు. వారిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. డ్రైవరుతో పాటు యజమానిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని.. అక్రమ రవాణా వెనుక ఉన్నవారిని అందరినీ బయటకు లాగి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరు ట్రక్కుల్లో తరలిస్తున్న సుమారు 400ల గోవులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కాపాడారు. అనంతరం వాటిని గోశాలకు తరలించి పోలీసులకు అప్పగించారు. ఎమ్మెల్యే చొరవ పట్ల మానవతావాదులు, జంతు ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు. చట్టాలను కఠినంగా అమలు చేస్తే గోవధ జరగదని.. ఎమ్మెల్యేలు సైతం రోడ్డుపైకి వచ్చి సాహసాలు చేయాల్సిన అవసరం రాదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీశైలంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు..

## చెంచు గిరిజనులకు ప్రత్యేక ఆహ్వానం..



**శ్రీశైలం, (నినాదం):** మకర సంక్రమణం.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే ఈ కాలాన్ని మకర సంక్రమణంగా పిలుస్తారు. అదే మకర సంక్రాంతి అయింది. మకర సంక్రమణం పుణ్యకాలాన్ని పురస్కరించుకుని శ్రీశైలంలో ఈనెల రేపటి నుంచి మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడు రోజుల పాటు ఈనెల 18వరకు ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ఈనెల ఉదయం 12వ తేదీన ఉదయం 9.15 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశం, లోకాయుక్త కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. చండీశ్వరుడికి విశేష పూజలు చేస్తారు. జనవరి 13వ తేదీ నుంచి భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివార్లకు వాహన సేవలు ప్రారంభం కానున్నాయి. 15న స్వామి అమ్మవార్లకు బ్రహ్మోత్సవ కల్యాణం చేయనున్నారు. ఈ కల్యాణానికి ప్రత్యేకంగా చెంచు గిరిజన భక్తులను ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఇది ఏనాటి నుంచో వస్తున్న ఆనవాయితీ. ఇలా చెంచు గిరిజనులను ఆహ్వానించడం వెనుక ఒక కారణం ఉంది.

**చెంచుల అల్లుడు చెంచు మల్లయ్య**
చెంచులు శివుడిని “చెంచు మల్లయ్య” అని పిలుచుకుంటారు. స్వామివారికి వీరు సమర్పించే తేనె, పండ్లు, అటవీ ఉత్పత్తులను అత్యంత పవిత్రంగా భావిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీశైల గిరి ప్రదక్షిణ చేసే సమయంలోనూ చెంచులకు అగ్రతాంబూలం దక్కుతుంది. పురాణాల ప్రకారం, శివుడు కిరాత రూపాన్ని ధరించి శ్రీశైల అడవుల్లో విహరిస్తున్నప్పుడు, ఆ ప్రాంతంలోని చెంచు జాతికి చెందిన ఒక యువతిని (చెంచు లక్ష్మి) ప్రేమించి వివాహం చేసుకున్నాడని స్థానిక కథనం. అందుకే చెంచులు మల్లికార్జున స్వామిని తమ “అల్లుడు”గా భావిస్తారు. ఈ బంధుత్వం కారణంగానే స్వామివారి కల్యాణంలో వారు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారు. గిరిజన సంస్కృతిని, ప్రకృతితో వారికున్న అనుబంధాన్ని గౌరవించడానికి ప్రభుత్వం, దేవస్థానం ఈ ప్రత్యేక ఆహ్వానాన్ని పంపిస్తాయి. వారు తీసుకువచ్చే పవిత్రమైన పుట్టమన్ను, అటవీ పూలను పూజల్లో వినియోగించడం కూడా ఒక ఆచారం.

# రాజధానిపై మాజీ ఉపరాష్ట్రపతి కీలకవ్యాఖ్యలు



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి విషయమై ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అధికార, ప్రతిపక్ష నేతలు విమర్శలు ప్రతి విమర్శలతో రాజధాని విషయాన్ని రచ్చకీడుస్తున్నారు. ప్రజాధనం వృధా చేస్తున్నారని, మదర్ ఆఫ్ ఆల్ స్కాంస్ అంటే అమరావతి అని వైసీపీ ఆరోపణలను గుప్పిస్తుంటే.. మూడు రాజధానుల పేరుతో రాజధాని అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని.. జగన్ అసలు ఏపీలోనే ఉండరని.. బెంగళూరు నుంచే కార్యకలాపాలు నడిపిస్తారని.. అక్కడి నుంచి ఏపీపై కుట్రలు చేస్తున్నారని టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పెద్ద మనిషిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పందించారు. వివాదాన్ని సద్దుమణిగేలా చేసేందుకు రంగంలోకి దిగారు. ఎత్తుకు పై ఎత్తులు, మాట పట్టింపులు, వివాదాలకు ఆస్కారం లేకుండా అందరూ కలిసి రాజధాని నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయమై మాజీ ఉపరాష్ట్రపతి ఆదివారం మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంతో పాటు అందరం కలిసి రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. అమరావతి అంటే గుంటూరు, గన్నవరం, విజయవాడ, తాడికొండలు మాత్రమే కాదని ఆంధ్రుల ఆకాంక్షకు ప్రతిరూపమని పేర్కొన్నారు. రాజధాని అంటే ఇలా ఉండాలి అనేలా అమరావతి రూపుదిద్దుకుంటుందన్నారు. భవిష్యత్తులో పూర్తిగా అభివృద్ధి చెందిన అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణం విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని స్పష్టం చేశారు. అధికారపక్షం, ప్రతిపక్షం అనే బేధం లేకుండా అందరూ కలిసి అమరావతిని అద్భుతంగా తయారు చేస్తారనే నమ్మకం తనకుందన్నారు. ఈ విషయంలో అనవసర వివాదాలను సృష్టించొద్దని కోరారు. అమరావతి అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు నెలకొన్న నేపథ్యంలో.. ప్రజలంతా వైషమ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. హైదరాబాద్ తరహాలోనే అమరావతిని కూడా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# చతుశ్శతాధిక చిత్ర సంగీత దర్శకులు సత్యం

## సంగీత దర్శకులు సత్యం వర్ధంతి

పాత కాలపు రోజుల్లో సంగీత దర్శకులెవరూ అవకాశాల కోసం నిర్మాతల వెంటపడలేదు. నిర్మాతలే అన్వేషించేవారు. "కొత్త వాళ్లలో ప్రతిభగలవారుంటారు. వాళ్లని పట్టుకోవాలి" అని ఆలోచించే రోజులవి. యస్. భావనారాయణ 'పాలమనసులు' (1968) సినిమా మొదలు పెట్టాక, కొత్త సంగీత దర్శకత్వం కోసం వెదికే కార్యక్రమంలో, అప్పటికి ఆదినారాయణ రావు వద్ద అసిస్టెంటుగా ఉన్న "డోలక్ సత్యం" దృష్టిలో పడి, ఆ అవకాశాన్ని పొందారు. తమ ప్రతిభ కనబరిచిన సత్యం పాలమనసులు'తో తెలుగు సినిమా సంగీత దర్శకుడై ఎన్నో చిత్రాలు చేశారు. డోలక్ సత్యమే చెళ్ళపిళ్ల సత్యనారాయణమూర్తి. ఆయనే సినిమా రంగానికి, తెలుగు సినిమా సంగీత ప్రియులకు సుపరిచితులైన మ్యూజిక్ డైరెక్టర్ సత్యం.



చెళ్లపిళ్ల సత్యం (1933 – 1989) తెలుగు సినిమాలలో సంగీత దర్శకులు. విజయనగరం జిల్లాలో కొమరాడ గ్రామంలో జన్మించారు. సత్యం వంశస్థులంతా సంగీత సాహిత్యాలలో ఉద్దండులే. ముఖ్యంగా ముత్తాత చెళ్లపిళ్ల వేంకట కవి, ఆ కాలంలో తిరుపతి వేంకట కవులలో ఒకనిగా, మహాకవిగా కీర్తి గడించారు. చిన్నప్పటి నుంచి సంగీతం అంటే ఆసక్తి కనబరిచేవారు. హరికథా భాగవతార్ అయిన తాతయ్య చెళ్ళపిళ్ళ సత్యనారాయణ దగ్గర పదేళ్ళ వయసులోనే సంగీతం పాఠాలు ప్రారంభించి కృతులు వరకూ నేర్చుకున్నారు. సాలూరుకు చెందిన పట్రాయని సీతారామశాస్త్రి ఆ చుట్టుపక్కల ఊళ్ళల్లో పేరొందిన విద్వాంసులు. ఆయన దగ్గర కొంతకాలం సంగీతం నేర్చుకున్నారు. ఓరోజు కాకినాడకు చెందిన "యంగ్ మెన్స్ హ్యాపీ క్లబు వారి డ్రామా వేయడానికి సాలూరు వెళ్లారు. ప్రముఖ సినీ నటి అంజలి భర్త సంగీత దర్శకులు ఆదినారాయణరావు ఆ క్లబ్ కు కీలక వ్యక్తి. స్నేహితులంతా సత్యాన్ని తీసుకెళ్లి ఆయనకు పరిచయం చేశారు. అక్కడి నుంచి "యంగ్ మెన్స్ హ్యాపీ క్లబులో ఆదినారాయణరావుకు సహాయకునిగా పనిచేయడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆదినారయణరావుకు అంజలీ దేవితో వివాహం అయింది. ఆదినారాయణరావు ఓపెద్ద ఇల్లు తీసుకున్నారు. వాళ్ళతో పాటే సత్యం కూడా అందులో చేరారు. ఆదినారాయణరావు ఆర్కెస్ట్రాలో తబలా నిపుణుడైన పెద్ద అంజయ్య ఉండేవారు. ఆయన డోలక్ ఎలా వాయిస్తున్నాడో సునిశితంగా గమనిస్తూ, ఎవరూ లేనప్పుడు అలా అనుకరిస్తూ నేర్చుకుంటుండే వారు. ఆ తరువాత టి.వి. రాజు గారి ఆర్కెస్ట్రాలో ఎనిమిదేళ్లు అక్కడే పనిచేశారు.

1962వ సంవత్సరంలో ఎం.ఎస్.నాయక్ నిర్మించిన "శ్రీ రామాంజనేయ యుద్ధ" అనే కన్నడ సినిమాకి మొదటిసారిగా సంగీత దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని నూటికి నూరు పాళ్ళు సద్వినియోగం చేసుకున్నారు సత్యం. మొదట్లో తెలుగులో అడప దడప సినిమాలు చేస్తూన్నా మంచి గుర్తింపు రాలేదు ' ఈలోపు కన్నడంలో 42 సినిమాలకు స్వరకల్పన చేశాక 1973 లో "కన్నె వయసు" సినిమా తరువాత ఇక తెలుగులో వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది. సత్యం స్వర జీవితంలోనే అగ్రతాంబూలం ఇవాల్సిన "ఏ దివిలో విరిసిన పారిజాతమో" పాట ఈ సినిమాలోనిదే. ఇలా తన 20 ఏళ్ల సినీ జీవితంలో ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్ బాబు. కృష్ణంరాజు, చిరంజీవి వంటి అగ్రతారల చిత్రాలకు విజయవంతమైన సంగీతం అందించారు.

70 వ దశకంలో దాదాపు కృష్ణ నటించిన అన్నీ కౌబాయ్ చిత్రాలకు సత్యమే స్వరసారధి. నటుడు చలం నిర్మాతగా తీసిన మరియు హీరోగా నటించిన దాదాపు 20 సినిమాలకు సత్యమే ఆస్థాన సంగీత దర్శకుడు. 400కు పైగా తెలుగు, ఇతర భాషల చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు.

12 జనవరి, 1989న మృతి చెందారు.

అంకుశం (1990), ఆహుతి (1988), తలంబ్రాలు (1987), మహానగరంలో మాయగాడు, (1984), పట్నం వచ్చిన పతివ్రతలు (1982)ప్రేమ నాటకం (1981), గడసరి అత్త సొగసరి కోడలు (1981), ప్రేమ తరంగాలు (1980), నకిలీ మనిషి (1980), ఆరని మంటలు (1980), కోరికలే గుర్రాలైతే (1979), దొంగల దోపిడి (1978), మనుషులు చేసిన దొంగలు (1977), అందమే ఆనందం (1977), ప్రేమలేఖలు (1977), భక్త కన్నప్ప (1976), మంచివాళ్ళకు మంచివాడు, (1973), పాపం పసివాడు (1972), మట్టిలో మాణిక్యం (1971), ఇలా సత్యం సంగీత దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన ఎన్ని సినిమాలను పేర్కొన్నా, ఇతర చిత్రాలకు అన్యాయం చేసినట్టే.

ఏ దివిలో విరిసిన పారిజాతమో, పూచే పూలలోన వీచే గాలిలోన, ఇదే పాట ప్రతీ చోట ఇలాగే పాడుతుంటాను, స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం, కలిసే కళ్లలోన కురిసే పూలవాన, రాధకు నీవేరా ప్రాణం, ఓ బంగరు రంగుల చిలకా పలుకవా, సన్నజాజికి, గున్నమామికి పెళ్లి కుదిరింది, తెల్లావారకముందే పల్లె లేచింది, మంచిని సమాధి చేస్తారా ఇది మనుషులు చేసే పనియేనా, రాగమో ఇది ఏ తాళమో, నా జీవన సంధ్యా సమయంలో, నా రాశి కన్యరాశి, నా రాశి మిథునరాశి, రామచిలకా పెళ్ళికొడకెవరే, ఆరనీకుమా ఈ దీపం కార్తీకదీపం, తీస్కో కోకోకోలా వేస్కో రమ్ము సోడా, నీ కౌగిలిలో తలదాచి నీ చేతులలో కనుమూసి, ఇలా ఎన్ని చెప్పినా ఆ పాత మధురాలు, ఎక్కడికో తీసుకెళ్ళే పాటలు సత్యం సంగీత దర్శకత్వ ప్రతిభకు నిలువెత్తు సాక్ష్యాలు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494

# భారతదేశంలో వ్యవసాయం.. రైతుల బాధలు

21వ శతాబ్దంలో భారతదేశం ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక శక్తిగా అవతరించింది. దేశంలో స్థూల జాతీయోత్పత్తి ఇతోదికంగా పెరగడంతోపాటు పేదరికపు నిష్పత్తి కూడా గణనీయంగా తగ్గింది. అయితే ఈ దృశ్యానికి మరొకవైపు భారతీయ గ్రామాలలోని అత్యధిక సంఖ్యాక రైతులు తీవ్రమైన వ్యవసాయ సంక్షేమంలో జీవిస్తున్నారు.

**భారత్ వ్యవసాయం:**
ఏదైనా ఆగుతుంది కానీ వ్యవసాయం మాత్రం కాదు అని జవహర్లాల్ నెహ్రూ అన్నారు. వాతా వరణ పరిస్థితులలో మార్పులు దుష్ఫలితాలు లాభదాయకంగా నిదానలు సరైన నీటిపారుదల సౌకర్యాలు లేకపోవడం పంటల సరైన బీమా పథకాలలేమి ఆదాయం వస్తుందని నమ్మకం లేకపోవడం అంటే ఎన్నో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ కూడా భారతీయ రైతులు దేశాన్ని ప్రపంచస్థాయిలో అత్యధికంగా వరి గోధుమ కూరగాయలు పళ్ళు పాల ఉత్పత్తులు గల దేశంగా ఘనతకి ఎక్కించారు. దేశంలోని రైతులను 85% చిన్న తరహా ఉపాంత రైతులు, 65% పంట పొలాలు వర్షాధారాలు పెట్టుబడి ఖర్చులు అధికంగా ఉండడం ఆదాయాలు తక్కువగా రావడం దీని ఫలితంగా తీసుకున్న వ్యవసాయ రుణాలను తీర్చలేకపోవడం నిర్లక్ష్యం ఇవన్నీ చిన్న తరహా ఉపాంత రైతులు వ్యవసా యాన్ని చేయడానికి వీలు లేని పరిస్థితులు కల్పి స్తున్నాయి. భారతదేశంలోని వ్యవసాయ సంక్షో భం విషాదం ఏమిటంటే రైతుల ఆత్మహత్యల సంఖ్య పెరగడం రైతుల ఆత్మహత్యలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విదర్భ లాంటి ప్రాంతాలలోనే కాకుండా సంపన్న వ్యవసాయక మండలాలైన పంజాబ్ కర్ణాటకలో కూడా పెరుగుతున్నాయి. రైతుల ఆత్మహత్యలు కేవలం కరువు కాటకాలు పేదరికంతో బాధపడుతున్న ప్రాంతానికి పరి మితం కాదు ఉత్పాదక వ్యవసాయ ప్రాంతాలైన కర్ణాటక పంజాబ్ పశ్చిమ బెంగాల్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర వంటి ప్రాంతాలలో కూడా రుణ బాధ్యతల నుంచి తప్పించుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.



**రైతుల ఆత్మహత్యలు:**
వ్యవసాయదారుల ఆర్థిక సామాజిక ప్రపంచా లలో వస్తున్న మార్పులకు ప్రతిస్పందనలుగా ఆత్మహత్యలు పరిగణించరాదు. సరైన సమ యంలో పెట్టుబడి లేక అధికవడ్డీకి అప్పులు తెచ్చి వ్యవసాయానికి ఉపయోగిస్తుండడం వల్ల కాల ప్రభావం వల్ల మార్కెటింగ్ ప్రభావం వల్ల స్థానిక పరిస్థితుల వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టాలకు లోనవుతుండడంతో ఏమి చేయలేని పరిస్థితుల్లో సరియైన కౌన్సిలింగ్ దొరక్క రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

వ్యవసాయ సంక్షోభానికి కారణాలు: భారతదే శంలో ఈనాడు వ్యవసాయ రంగం అనుభవి స్తున్న సంక్షోభానికి వర్షాలు మార్కెట్ అనే రెండు కారణాలు పేర్కొనవచ్చు. కరువు పరిస్థితులు రైతులలో కాలం గాని కాలంలో వానలు దాని ఫలితంగా ఏర్పడే పంట నష్టం ప్రపంచస్థాయిలో వ్యవసాయ పంటల దరలు పడిపోవడంతో దేశంలోని వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం అవన్నీ భారత దేశంలోని రైతులను కష్టాలపాలు చేస్తున్నా యి. వారి ఆదాయాలు పడ పోవడంతో తీసుకున్న అప్పులు తీర్చలేక పోతు న్నారు. పరిస్థితి రుణాల మాఫీ కోసం డిమాండ్ చేయడానికి దారితీస్తుంది. భూక మతాల పరిణామం చిన్నవిగా ఉండడం అత్యధికంగా ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తీవ్రతరం కావడం మార్కెట్లు కుచించకపోవడం మొదలైన పరిస్థితుల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభానికి కారణం అవుతుంది.

**నివారణకు ప్రభుత్వ చర్యలు:**
వ్యవసాయానికి కావలసిన నీటి వసతులను మెరుగు పరచవలసిన అవసరం ఉంది. వ్యవసా యానికి కావాల్సిన నీటిపారుదల విద్యుత్ శక్తి సబ్సిడీలు లభిస్తున్నాయి. కాబట్టి చాలామంది రైతులు నీటిపారుదల సౌకర్యాలు లభించగానే కావలసిన వరి, చెరుకు వంటి పంటలు పండించడానికి ప్రయత్నిస్తారు. ఈ పంటలు దేశ అవసరాల కంటే ఎక్కువగా పండిస్తున్నారు. 2014లో భారతదేశం 12 మిలియన్ల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వేగమతి చేసి వరుసగా మూడు సంవత్సరాలుగా అత్య ధికంగా బియ్యాన్నిఎగుమతి చేసే దేశంగా ఖ్యాతిగాంచిం ది. చెరుకు పంట కూడా చాలా ఎక్కువగానే పండిస్తున్నప్పటికీ ప్రపంచస్థాయిలో చెరుకు ధరలు తక్కువ ఉండడంతో ఎగు మతి చేయడానికి అవకాశం లేకపోవడంతో చెరుకు పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపో యింది. అయితే వారి చెరుకు ఎగుమతి చేయ డం అంటే కొత్తగా ఉన్న అన్నిటిని ఎక్కువగా ఉపయోగించుకోవడమే. ఈ స్థితి నుండి రైతు లను రక్షించడానికి రైతులకు ఉపయోగపడేలా కొత్త పదకాలను పంట మార్పిడి పద్ధతులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. "ప్రతి చుక్క నీటికి ఎక్కువ పంట" అనే కలను సాకారం చేయడం కోసం ప్రవేశపెట్టిన పథకమే ప్రధాన మంత్రి కృషి సంచాయత యోజన (పిఎంకె ఎస్ వై) పథకం అంతే కాకుండా ప్రస్తుత పంటల బీమా పద్ధతిని సవరించవలసిన అవసరం ఉం ది. దీంతో పాటు రైతులను సమూహాలుగా వ్యవ స్థీకృతం చేయాలి. వ్యవసాయ సంబంధిత



ఉపా ధి అవకాశాలు కల్పించడం గ్రామాలలో రవాణా సౌకర్యాలు కలిగి ఉండడం గిడ్డంగుల నిర్మా ణం అంటే కార్యకలాపాలను కుదురుతం చేయా లి. ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్ జాతీయ మార్కెట్ ను ఏర్పడడానికి ఈ అడ్డంకులనన్నీ తొలగించవలసిన అవసరం ఉంటుంది. క్లుప్తంగా చెప్పాలంటే వ్యవసాయ సంక్షోభాన్ని తగ్గించడానికి మెరుగైన నీటిపారుదల, అవస్థలు నీటి నిర్వహణ వైవిధ్య పూరితమైన వ్యవసాయ విధానం శాస్త్ర ఆధారితమైన పంటల బీమా మార్కెట్లు అందుబాటులోకి రావడం తదితర అంశాల వల్ల రైతులు అధికంగా ఆదాయాన్ని పొందగలుగుతారు. ఏఐ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించవచ్చు. ప్రస్తుతం లభ్యమవుతున్న డ్రోన్ వ్యవస్థ ద్వారా కాలాన్ని డబ్బును ఆదా చేస్తూ నూతన వ్యవసాయ మెలుకువలతో అత్యధికంగా పంటను పండించి మరో సస్య విప్లవానికి నాంది పలకవచ్చు. తద్వారా వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతోంది అనడంలో సందేహం లేదు.

పందిరి శ్రీనివాసులు .
ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె (జర్నలిజం)
పిజిడిసిజే ( జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ

# తొలి ఎలక్ట్రానిక్ మాస్ మాధ్యమం రేడియో

**1908 జనవరి 12...ఈఫిల్ టవర్ నుండి మొట్ట మొదటిసారి రేడియో సందేశాల ప్రసారం**

రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు "మార్కోనీ" కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది.మార్కోనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు.

క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు డయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే.

వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు



తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా నానా సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు.

1908 జనవరి 22న చాలా దూర ప్రాంతాలకు రేడియో సందేశాలను ఈఫిల్ టవర్ నుండి మొట్టమొదటిసారి ప్రసారం చేశారు.

మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి.

1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది.

బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

ఆకాశవాణి ప్రపంచం లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయము కొత్త ఢిల్లీ లోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్ లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి యొక్క విభాగము. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే.

దేశాభివృద్ధిలో ప్రభుత్వాధీంలో ఉన్న రేడియో, అన్ని రంగాలలోను సమాచారాన్ని ఇస్తూ దేశ సమగ్రతకూ, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతోంది. ఆల్ ఇండియా రేడియో సేవలు దేశ వ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92%, మొత్తం జనాభాలో 99.19%కి చేరుకుంటున్నది. 23 భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్... 9440595494**

## నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన సీనియర్ న్యాయవాది దుస్సా జనార్ధన్



**కోరుట్ల, జనవరి 11(నినాదం):** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీనియర్ న్యాయవాది దుస్సా జనార్దన్ న్యాయవాదుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆదివారం కోరుట్ల, మెట్టుపల్లి, జగిత్యాల్ కోర్ట్ న్యాయవాదుల ను కలిసి ప్రచారంలో చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన వ్యక్తి దుస్సా జనార్దన్ అని కొనియాడారు. జనార్దన్ కు మొదటి ప్రాధాన్యత ఓటు సీరియల్ నెంబర్ 45 కి వేస్తామని న్యాయవాదులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కోరుట్ల, మెట్టుపల్లి, జగిత్యాల్ బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెలుగు సినీ రంగ ఆణిముత్యం ముక్కామల

ముక్కామల కృష్ణమూర్తి తెలుగు సినిమా రంగంలో సుస్థిరమైన ముద్ర వేశారు. ఆయన కథనాలు,పాత్రలు, దర్శక త్వం, రచనతో తెలుగు సినిమా రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేశారు. నటుడిగా మాత్రమే కాకుండా రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఆయన తన ప్రతిభను చాటారు. 1950, 1960 దశకాల్లో తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయన పేరు వెలుగొందింది.

**ప్రారంభ జీవితం**
ముక్కామల కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్‌లో1920 ఫిబ్రవరి28న గుంటూరు జిల్లాగురజాలలో జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినప్పటికీ, చిన్నతనం లోనే కళలపై ఆసక్తి కలిగి రంగస్థల నటుడిగా మంచిపేరు సంపాదించారు. ఆయన నటనలో సహజత్వం, భావోద్వేగాల ప్రదర్శన ప్రేక్షకులను మెప్పించేవి. రంగస్థల అనుభవం ఆయనకు సినిమా రంగంలో ఉపయోగ పడింది.

సినీ జీవితం:
ముక్కామలకృష్ణమూర్తి 1950లలో తెలుగుసినిమా రంగంలో ప్రవేశించారు. అప్పటి తెలుగు సినిమాలు భక్తి, చారిత్రక, జానపద కథల ఆధారంగా సాగేవి. ఈ తరహా సినిమాల్లో ఆయనపాత్రలు అత్యంత గుర్తింపు పొందాయి.

**ముఖ్య చిత్రాలు...**
జగదేకవీరుని కథ, శ్రీకృష్ణ పాండవీయం, ఉమాచండి గౌరి శంకరుల కథ, లైలామజ్ను (ఈ సినిమాలో భానుమతి తండ్రిగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు), మాయాబజార్ వంటిచిత్రాల్లో ఆయన విలక్షణమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు.

దర్శకుడు, రచయితగా ...
ముక్కామల నటనకే పరిమితం కాకుండా రచయితగాఓ దర్శకుడిగా తన ప్రతిభను చాటారు.

**దర్శకత్వం:** ఆయన దర్శకత్వం వహించిన "మరదలు పెళ్లి", "ఋష్యశృంగ"వంటి చిత్రాలు ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి.

**రచన:** కథలు రాయడం ఆయనకు ప్రత్యేకమైన అభిరుచి. ఆయన రాసిన కథలు నాటకీయతతో, భావోద్వేగాలతో నిండి ఉండేవి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

## స్ఫూర్తి ప్రధాత

# స్వామి వివేకానంద



స్వామి వివేకానంద అంటేనే వినయం, విధేయత
యువతకు దిశా నిర్దేశం అందించిన గొప్ప ముని
వివేకానంద బాల్యంలో అపర మేధస్సుతో
ఉపాధ్యాయులను సైతం ఆలోచింపజేశారు....

నరేంద్రుడిగా బాల్యంలోనే ధైర్య సాహ?సాలు చూపుతూ
నిత్యము యోగాసనాలు ధ్యానము చేసేవారు....

బాల్యంలోనే దేశ సేవకై అధ్యాత్మికతతో నిరంతరము
మేధస్సును ప్రదర్శిస్తూ సమాజ కోసం ఆలోచించే వారు....

చికాగో పర్యటన చరిత్ర పుటల్లోనే కాకుండా
దేశ ఖ్యాతిని, కీర్తిని తెలిపిన వివేకానందుడు....

వివేకానంద ఎన్ని విజయాలు అధిరోహించిన
హంగు ఆర్భాటాలు లేకుండా సాధారణమైనారు...

యువత దేశానికి కీలకం కావాలంటూ, భవిష్యత్తు
తరాలకు మూలం కావాలంటారు స్వామి వివేకానంద...

**మిద్దె సురేష్**
**కవి, వ్యాసకర్త, సమీక్షకులు**
**9701209355**

# "సాహితీ సూరీడు అలిశెట్టి ప్రభాకరుడు"

## నేడు అలిశెట్టి జయంతి, వర్ధంతి

**అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న మహాకవి కాళోజి మాటలు, శ్రీశ్రీ తరువాత అంత ఎక్కువగా 'కోట్ల అయిన కవిత్వాన్ని సొంతం చేసుకున్న అలిశెట్టి ప్రభాకర్ కలం నుండి జాలువారి, హృదయాలను కదిలించే కవితాక్షరాలకు సరిగ్గా సరిపోతాయి. అలిశెట్టి ప్రభాకర్ అనేది నిజానికి వ్యక్తి పేరు కాదు. అగ్ని జ్వాలా మయమైన కవితా శక్తి పేరు. ...ఉప్పొంగే భావావేశానికి మామూలుగా కవులు అక్షరాలను అద్దితే, అలిశెట్టి కవితకు తన చెమటను, ఆపై రక్తాన్ని అద్దాడు. ఊపిరిని ఫణంగా పెట్టి అక్షరానికి ప్రాణ ప్రతిష్ట చేశాడు. సామాజిక సమస్యలపై కలంతో పోరాడి, తన పోరాట మాధ్యమం కవిత్వమే అని భావించి, కెమెరా కన్ను...కుంచె గన్ను...కవాతు పెన్నుల ఏకీకరణతో, కవిత కోసమే బతికాడు. కవిత కోసమే ప్రాణాలిచ్చాడు. కుటుంబ పోషణార్థం ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకున్నప్పటికీ, తాను జీవించ డానికి కవిత్వాన్నే ఆహారంగా తీసుకుని, మరణానికి భయపడక, పరిస్థితులలో రాజీ పడలేక, ఆశయాల కోసం దేహాన్నే ఫణంగా పెట్టి అమారుడైనాడు అలిశెట్టి. అలిశెట్టి కవిత్వం ఒక్కసారి చదివితే చాలు, నిద్రాణంగా ఉన్నవాణ్ని సైతం నినాదమై మేల్కొల్పుతుంది.**

అలిశెట్టి ప్రభాకర్ నేటిజిల్లా కేంద్రమైన జగిత్యాలలో 1956 జనవరి 12న పుట్టాడు. అలిశెట్టికి ఏడుగురు అక్కా చెల్లెళ్ళు, ఇద్దరు అన్నదమ్ముళ్ళు గల పెద్ద కుటుంబంలో జన్మిం చగా, తండ్రి ఆకస్మికంగా మరణంతో 11ఏళ్ల వయసులో ప్రభా కర్ కుటుంబపోషణ బాధ్యతలు స్వీకరించాడు. ఆదర్శాలకు అనుగుణంగా పేదరాలయిన 'భాగ్యం'ను పెళ్ళి చేసుకొ న్నారు. జీవిక కోసమే తప్పా, ఏనాడు సంపాదన కొరకు ఆరాటపడని మనిషి. తన కళ ప్రజల కోసమే అని చివరి వరకు నమ్మాడు. చిత్రకారుడిగా, ఫోటోగ్రాఫర్‌గా వృత్తి జీవి తాన్ని కొనసాగిస్తూనే, కవిగా ఎదిగాడు. జగిత్యాల, కరీం నగర్, ఆపై1982 లో హైదరాబాదుకు మకాం మార్చాడు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా, సిటీ లైఫ్ పేరుతో హైదరాబాద్ నగరం కవితా వస్తువు గా, మినీ కవిత్వం రాశాడు. తన కవిత్వంతో పాఠకుల్లో ఆలోచనాదృక్పథాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన అతికొద్ది మంది కవుల్లో అలిశెట్టి ఒకడు. క్షయ బారిన పడి 1993 జనవరి 12న మరణించాడు. ఆయన మొదట చిత్రకారుడిగా జీవితాన్ని ప్రారంభించాడు. ప్రారంభంలో పత్రికలకు పండుగలు, ప్రకృతి, సినీనటుల బొమ్మలు వేసేవాడు. సిరిసిల్లలో రాం ఫోటో స్టూడియోలో ఫోటోగ్రఫీ నేర్చుకొని,1975లో జగిత్యాలలోని సొంత ఇంట్లో "పూర్ణి మ" స్టూడియో ప్రారంభించాడు. కరీంనగర్‌లో స్టూడియో "శిల్పి" (1979), హైదరాబాద్లో స్టూడియో "చిత్రలేఖ" (1983) పేర్లతోనూ స్టూడియోలు నడిపి ఫోటో గ్రాఫర్‌గా జీవితాన్ని గడిపాడు.

జగిత్యాలలో "సాహితీ మిత్ర దీప్తి సంస్థ" పరిచయంతో కవిత్వ రంగంలో ప్రవేశించాడు. పేదరికం, ఆకలితో సహ వాసం చేయడాన్ని అలవాటు చేసుకున్నాడు. నిరుద్యోగం, నగర జీవితం గురించి కవితలు అల్లాడు. మెజారిటీ ప్రజల బాధలూ, గాథలే తన కవిత్వానికి ముడి సరుకని చెప్పుకు న్నాడు. 'గొర్రె మందతో నడిచేకంటే.. చీమల బారులో చేరితే మేలు' అనే భావించాడు.

1974లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వచ్చిన పరిష్కారం అచ్చులో కనిపించిన అలిశెట్టి మొదటి కవిత. ఎర్ర పావురాలు (1978) అచ్చైన ఆయన మొదటి కవితా సంకలనం. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆరేళ్ళ పాటు సీరియల్‌గా "సిటీ లైఫ్ పేరుతో హైదరాబాద్ నగరంపై రాసిన "మినీ కవితల"తో ప్రఖ్యాతి పొందాడు. సామాజిక చైతన్యమే ధ్యే యంగా కవిత్వం రాశాడు. ఎర్ర పావురాలు (1978), మంటల జెండాలు (1979), చురకలు (1981), రక్త రేఖ (1985), ఎన్నికల ఎండమావి (1989), సంక్షోభ గీతం (1990), సిటీ లైఫ్ (1992), తదితర ప్రసిద్ధ కవితలు అచ్చులో వచ్చాయి.

తను శవమై../ఒకరికి వశమై.../తనువు పుండై.../ఒకడికి పండై../ఎప్పుడూ ఎడారై.../ఎందరికో ఒయాసిస్సై..'లో ఉన్నవి మొత్తం పన్నెండు పదాలే. సెక్స్ వర్కర్ల దయనీయ స్థితి గురించి రాసిన అలిశెట్టి కవిత అల్ప పదాలలో అనల్ప భావాలను అద్దుకుని, సుప్రసిద్ధమైనది. వేశ్యల గురించి ప్రస్తావన వచ్చిన అనేక సందర్భాలలో అనేక మందిచే ఉదహరింపబడిన కవిత.హృదయ త్రాసు కవిత ఆయనకు కవిగా మంచి పేరు తెచ్చినదే.



**ఉదహరింపు కవితలో ...**
ప్రతిభలేకపోతే జీవితం వ్యర్థం అని, సాధన చేస్తేనే బండ శిల్పంగా మారుతుందని, కాలానికి వదిలేయకుండా ప్రయ త్నం చేయాలని, చిన్న కవితలో ఎంతో అందంగా చెప్పాడు ప్రభాకర్.

జీవితం అనే మినీ కవితలో మనిషి ప్రకృతిని చూసి ఎంతో నేర్చుకోవలసినది ఉందంటాడు. చిన్న విత్తనం నుంచి బయ టకు వచ్చిన మొక్క, మానుగా మారి కొమ్మలు, రెమ్మలతో శాఖోపశాఖలుగా విస్తరిస్తుంది. ఆకాశం అంత ఎత్తును చూ స్తుంది. అంతేకాదు, తాను సమాజానికి ఎంతో ఉపయోగప డుతుంది. ఆశ్రయించినవారికి నీడ ఇస్తుంది. సమాజంలో పుట్టిన వ్యక్తి కూడా స్వార్థ చింతన మానుకుని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుని తనకు, తన కుటుంబానికే కాక సమాజానికి ఉపయోగపడాలి అనే సందేశాన్ని ఎంతో తేలికైన మాటలతో,జీవితంలో నిరాశావాదానికి చోటులేదని, వృక్షం స్వయంకృషికి ప్రతీక అని వివరించాడు.

అలిశెట్టి కవిత 'రక్తరేఖ'లో ...
"నువ్వు ఉరిమి చూసినపుడు
ఊరంతా పాలేర్లేవాళ్ళే
ఊరినించి తరిమికొడితే
నీ బ్రతుకంతా పల్లేర్లే"
అంటూ భూస్వాములను హెచ్చరించడం,అలాగే..
"పుస్తకం లోంచి దులిపేసిన అక్షరాల్లా లక్షకి లక్షలు
దేశమంతా నిరుద్యోగులై నిండుకున్నారు" అంటూ నిరుద్యోగం గురిం చి, తనకవిత్వంలో ముక్కు సూటిగా, పదునుగా, ఘాటుగా, విమర్శించిన భావావేశపు తీరు తెలుగులో–కవిత్వంలో బహు అరుదు.

""జలగాలు' 'బ్రహ్మ'జెముళ్ళూ
అవకాశవాది 'రూలుకర్రా' 'ఆరణాల కూలీ'
'పునాది'లేని 'భవనం' నాచారం 'సన్యాసులూ '
అంతర్గత కలహాలు, తరుచూ సీఎంల మార్పులు...
ముఖ్యమంత్రులు ఎవరైనా, అక్షరాలా అరాచకంలో
మార్పుండదు" అని చెపుతూ, కాసు, జలగం, అంజయ్య, భవనం, చెన్నారెడ్డి, ఎన్టీఆర్, నాదెండ్ల ఇలా ఆనాటి ముఖ్యమంత్రుల తీరు పైనా పెన్నును గురి పెట్టాడు.

జగిత్యాలో ఉన్న సమయంలో అలిశెట్టి కవితలు రాయడం, పోస్టు చెయ్యడమే ప్రధాన కార్యక్రమంగా చేసుకున్నాడు. తాను అనుభవించిన పేదరికం, దగ్గర నుండి చూసిన అణ గారిన వర్గాల బ్రతుకు వెతలకు కల్పించిన అక్షర రూపాలు సమ కాలీన కవులపై తీవ్ర ప్రభావం చూపాయి. మార్గ నిర్దేశనం చేశాయి. తన కవిత్వంలో మహిళల పట్ల ప్రేమ, ఆర్తిని కలగలిపడంతో పాటు, దళిత, ముస్లిం, చేనేత, గౌడ బతుకుల వెతలను, రైతు, కార్మికుడు, విద్యార్థి, ఇలా అందరి సమస్యలను కవితా అంశాలుగా చేసుకున్నాడు.

గాడి తప్పుతున్న సమాజాన్ని, అడుగంటుతున్న మానవీయ విలువల్ని హృదయంతో చూసి, రక్తం రంగరించి రాశాడు. కవిత్వమంటే ఏమిటో తాను 1978లో ప్రకటించిన తొలి కవితా సంకనం 'ఎర్రపావురాలు'లో "నా గుప్పిట్లో మందు తున్న ఎన్నో గుండెలు ఒక్కొక్కదాన్లో దూరి, వాటిని చీరి ,రక్తాశ్రువులు ఏరిపరిశీలిస్తాను నేను" అన్నాడు.

కుంచెని, కెమెరా లెన్సుని, కలాన్ని ఏకం చేసి తెలుగు కవితకు పుష్టి చేకూర్చాడు. రెండున్నర దశాబ్దాల కింద శరీరాన్ని త్యజించినా, ఆయన కవిత్వం మాత్రం గోడలపై నినాదాలై, వ్యాసాలకు మొదలు తుదలై, ప్రజల నోటి నుడికారమై నిరంతరం స్ఫురణకు వస్తూనే ఉంది. సమాజ మార్పుని ఆకాంక్షిస్తూ పేదరికానికి బలైన కవి. 'మరణం నా చివరి చరణం' కాదని, సమరమే తన అంతిమ చిరునామా అని ప్రకటించాడు. అందుకేనేమో ఈ అరుదైన కవి అలిశెట్టి పుట్టిన, గిట్టిన తేదీలు ఒకటే అయి, మళ్లీ మళ్లీ పుడుతూ సమాజ పరిస్థితులపై తాను రాసిన కవితల ద్వారా సమరం సాగిస్తూనే ఉన్నాడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా కొనసాగుతూనే ఉన్నాడు.

**– రామ కిష్టయ్య సంగనభట్లసీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

# కుంకుమ పువ్వు శరీరానికి ఎంతో మేలు

అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో కుంకుమ పువ్వు ఒకటి. ఇది లిల్లీ కుటుంబానికి చెందినది. కుంకుమ పువ్వును సేకరించడం చాలా శ్రమతో కూడుకున్న పని. ఇది ఎక్కువగా ఇరాన్, గ్రీస్, మొరాకో, స్పెయిన్, కాశ్మీర్, ఇటలీలలో ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీనిని సేకరించడంతోపాటు పండించడం కూడా చాలా కష్టంతో కూడుకున్నది కనుక దీని రేటు ఎప్పుడూ ఎక్కువగానే ఉంటుంది. ఖరీదైన వంటకాల్లో మాత్రమే దీనిని ఎక్కువగా వాడతారు. బిర్యానీ, కుక్కీస్, కేక్స్, స్వీట్స్ తయారీలో కుంకుమపువ్వును ఎక్కువగా వాడతారు. అలాగే కుంకుమపువ్వు ఔషధ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఆధునిక ప్రకారం కుంకుమపువ్వును కామోద్దీపనగా, డయాఫోరేటిక్ గా, కార్మినేటివ్ గా, ఋతుస్రావం కలిగించడానికి కూడా ఉపయోగించవచ్చు.



### క్యాన్సర్ కణాలకు..

కుంకుమపువ్వును వాడడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను మనం సొంతం చేసుకోవచ్చు. కుంకుమపువ్వులో క్రోసిన్ అని పిలవబడే ముదురు నారింజ రంగులో ఉండే నీటిలో కరిగే కెరోటీన్ ఉంటుంది. ఇది మానవ క్యాన్సర్ కణాలు, అండాశయ కార్సినోమా, పెద్దప్రేగు అడె నోకార్సినోమా, మృదుకణజాల సార్కోమాలో అపోప్టోసిస్ ( ప్రోగ్రామ్డ్ సెల్ డెత్) ను ప్రేరేపిస్తుందని కనుగొనబడింది. కుంకుమపువ్వు ప్రాణాంతక క్యాన్సర్ కణాలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉందని పరిశోధనల ద్వారా వెల్లడించారు. అలాగే క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో సహాయపడే రోగనిరోధక కణాలైన లింఫోసైట్‌లు ఏర్పడటాన్ని కూడా ప్రేరేపి స్తుంది. అలాగే కుంకుమపువ్వు సారం వయస్సు పైబడడం వల్ల వచ్చే బలహీనతలను తగ్గించడంలో, వయసు పైబడడం వల్ల వచ్చే జ్ఞాపకశక్తి తగ్గుదలను తగ్గించే చికిత్సలో కూడా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

### హార్మోన్ సమస్యలకు..

అదే విధంగా కొందరు బాలికలు వయసు వచ్చినప్పటికీ వారిలో ఋతుక్రమం ప్రారంభమవ్వదు. అలాంటి వారికి పాలల్లో కుంకుమపువ్వు కలిపి ఇవ్వాలి. ఇలా చేయడం వల్ల వారిలో హార్మోన్లు ఉత్తేజితమవుతాయి. లైంగిక కోరికలు, లైంగిక సామర్థ్యం తక్కువగా ఉన్నవారికి కూడా కుంకుమపువ్వు సహాయపడుతుంది. నిద్రించే ముందు ఒక గ్లాస్ పాలలో చిటికెడు కుంకుమపువ్వు కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల లైంగిక సామర్థ్యం పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో కూడా కుంకుమపువ్వు మనకు సహాయపడుతుంది. పాలలో కలిపి కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుదల చక్కగా ఉంటుంది. జలుబు, జ్వరం వంటి వాటికి చేసే చికిత్సలో కూడా కుంకుమపువ్వు ప్రభావవంతంగా పని చేస్తుంది.





### సీజనల్ వ్యాధులకు..

జలుబు, జ్వరం వంటి వాటితో బాధపడే వారికి పాలల్లో కలిపిన కుంకుమపువ్వును నుదిటిపై రాయాలి. ఇలా చేయడం వల్ల ఆయా సమస్యల నుండి త్వరగా ఉపశమనం కలుగుతుంది. అలాగే వంటకాల తయారీలో చాలా మంది కృత్రిమ రంగులను వాడుతూ ఉంటారు. అలాంటి కృత్రిమ రంగులకు ప్రత్యామ్నాయంగా కంకుమపువ్వు పనిచేస్తుంది. ఈ విధంగా కుంకుమపువ్వు మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది ఎంత ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ దీనిని తక్కువ మొత్తంలో తీసుకోవాలని వారు చెబుతున్నారు. ముఖ్యంగా గర్భి ణీలు, పాలిచ్చే తల్లులు దీనిని తీసుకోకపోవడమే మంచిదని వారు తెలియజేస్తున్నారు. ఎక్కువ మొత్తంలో కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అది విషపూరితం కూడా కావచ్చని కనుక దీనిని తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో జాగృతి యువనాకులు వరికుప్పల గంగాధర్

**హైదరాబాద్(నినాదం):** వడ్డే ఓబన్న219వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జాగృతి యువనాకులు వరికుప్పల గంగాధర్ పాల్గొని వడ్డే ఓబన్న గారి త్యాగాలు, పోరాట స్ఫూర్తి గురించి గుర్తుచేస్తూ యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలు పునిచ్చారు. వారు మాట్లాడుతూవడ్డే ఓబన్న గారు బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడి పేదల కోసం, న్యాయం కోసం పోరాడిన మహా వీరుడు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు,ఇలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఇంటికి చేరవే యాల్సిన బాధ్యత మనపై ఉంది అని ఇంకా ఆయన రాబోయే కాలంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క ముఖ్యమంత్రి అయిన తరువాత, వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తింపజేసి, ఒక కోటి రూపాయల వరకు నిధులు కేటాయించి వారి ఉత్సవాలు ఘనంగా జరిపేలా జాగృతి యువజన విభాగం తరపున కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు,జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు దండెం ఆనంద్, బీసీ జాగృతి అధ్యక్షులు మారయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవళ్ళ వీరన్న, తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి గణేష్,వేముల భవాని, వరి కుప్పల కృష్ణ జాగృతి అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్ గౌడ్, బొమ్మిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్

# లెమన్‌ట్రీలోకి వార్‌బర్గ్ పింకస్ రూ.960 కోట్లు

### ఫ్లర్ హోటల్స్‌లో 41.09% వాటా




లెమన్‌ట్రీ హోటల్స్‌లో అమెరికా ప్రైవేటు ఈక్విటీ సంస్థ వార్‌బర్గ్ పింకస్ రూ.960 కోట్ల పెట్టుబడులు పెడుతోంది. తన అనుబంధ సంస్థ ఫ్లర్ హోటల్స్‌లో ఏపీజీ స్ట్రాటెజిక్ రియల్ ఎస్టేట్ పూల్ ఎన్‌వీ కలిగి ఉన్న 41.09% వాటాను వార్‌బర్గ్ పింకస్ అనుబంధ సంస్థ కోస్టల్ సెడార్ ఇన్వెస్ట్‌మెంట్ బీవీ కొనుగోలు చేసేందుకు తమ బోర్డు అనుమతి తెలిపిం దని లెమన్‌ట్రీ హోటల్స్ వెల్లడించింది. ఇందుకోసం విడతల వారీగా రూ.960 కోట్లు వెచ్చించనుంది. ఫ్లర్ వృద్ధికి ఈ పెట్టుబడులు దోహదం చేస్తాయని, ఎక్స్ఛేంజీల్లో ఈ సంస్థ వేరుగా నమోదు అవుతుందని లెమన్‌ట్రీ హోటల్స్ తెలిపింది.

ఈ లావాదేవీ పూర్తయ్యాక..: ఈ లావాదేవీ, రెండు విభిన్న ప్లాట్‌ఫామ్‌లను సృష్టిస్తుంది. లెమన్‌ట్రీ హోటల్స్ లిమిటెడ్ ఇకపై అసెట్-లైట్ హోటల్ నిర్వహణ, బ్రాండ్ ప్లాట్‌ఫామ్‌గా ఉంటుంది. ఫ్లర్ హోటల్స్ లిమిటెడ్ వృద్ధి-ఆధారిత హోటల్ యాజమాన్య ప్లాట్‌ఫామ్‌గా ఉండనుంది. లెమన్‌ట్రీ, ఫ్లర్ బోర్డులు ఈ పథకాన్ని ఆమోదించాయని.. నియంత్రణ సంస్థలు, వాటాదార్ల అనుమతి పొందాక, అమలు ప్రక్రియ పూర్తవుతుం దని తెలుస్తోంది.

ఈ లావాదేవీ తర్వాత ఫ్లర్, దేశంలో అత్యధిక ఆతిథ్య ఆస్తులు కలిగిన యజమానుల్లో ఒకటిగా మారనుంది. 24 నిర్వహణ హోటళ్ల (3,993 గదుల) నుంచి 41 హోటళ్ల (5,813 గదుల)కు సంస్థ పోర్ట్‌ఫోలియో విస్తరిస్తుంది. ఇండోర్, ఔరంగాబాద్‌లలో నిర్వహిస్తున్న ప్రస్తుత లీజ్ హోటళ్లను లెమన్‌ట్రీ కొనసాగిస్తుంది. ఫ్లర్‌కు బదిలీ చేస్తున్న 17 హోటళ్ల (1820 గదుల)తో పాటు ప్రస్తుతం ఫ్లర్ చేతిలో ఉన్న 24 హోటళ్ల (3,993 గదుల)ను లెమన్‌ట్రీ నిర్వహించనుంది. కొత్తగా ఈ గ్రూప్ ఏవైనా హోటళ్లను స్వాధీనం చేసుకుంటే, ఫ్లర్ ఆధీనంలోకే చేరతాయి.

స్టాక్ ఎక్స్ఛేంజీల్లో షేరు నమోదు: ఫ్లర్ షేరు ఎన్ఎస్ఈ, బీఎస్ఈల్లో నమోదవుతుంది. ఈ ప్రక్రియ పూర్తికి 12-15 నెలలు పట్టొచ్చని సంస్థ అంచనా వేస్తోంది. లెమన్‌ట్రీ హోటల్స్ వ్యవస్థాపకుడు పతంజలి గోవింద్ కేశ్వానీ, ఫ్లర్ హోటల్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు వ్యవహరిస్తారు. ఆయన లెమన్‌ట్రీలో నాన్-ఎగ్జిక్యూటివ్ పాత్రలోకి మారతారు.

# మానుకోట అనేక క్రీడలకు పుట్టినిల్లు

### ఉచిత ఆర్చరీ(విలు విద్య) శిక్షణా శిభిరము ప్రారంభోత్సవం లో ఎసిపి సాదుల సారంగపాణి



**మహబూబాబాద్ జనవరి 11(నినాదం):** మానుకోట అనేక క్రీడలకు పుట్టినిల్లు, అనేక మంది రాష్ట్ర ,జాతీయ , అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసిన మానుకోట జిల్లా లో పట్టణానికి చెందిన సాదుల సారంగపాణి పోలీస్ శాఖలో ఉన్నత అధికారిగా(ఎసిపి ) భాద్యతలు నిర్వర్తిస్తూ ఆర్చరీ(విలు విద్య) లో ప్రావీణ్యం పొంది , అనేక మెడల్ లు సొంతం చేసుకున్నారు. తన జన్మభూమి మానుకో టలో కూడ ఆర్చరీ క్రిడ ను మానుకోట విద్యార్థిని విద్యార్థులకు , యువతీ యువకులకు పరిచయం చేయాలనే తలంపుతో జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో తన తండ్రి సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత ఆర్చరీ(విలు విద్య) శిక్షణా శిభిరాన్ని ఈ రోజు ఉదయం ప్రారంబించారు. ఈ సందర్భముగా సాదుల సారంగపాణి మాట్లాడుతూ చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడం కాదు. బాలల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే ఆటలు ఆడటం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం, ఏకాగ్రత, పోరాట పటిమ, క్రమశిక్షణ, కొత్తగా ఆలోచించడం వంటి లక్షణా లను పెంపొందిస్తాయి అని అన్నారు . మన ప్రాచీన విద్యా విధానంలో వ్యాయామ, యుద్ధ విద్యలకు ప్రముఖ స్థానం ఉండేది. విలువిద్య, వేట, కత్తి సాము, గుర్రపు స్వారి, వంటివి బాల్యం నుంచే పాఠాల్లో భాగమయ్యేవి. యోగ నేర్చుకోవడం విద్యార్థుల ప్రణాళికలో ఉండేది. ఫలితంగా పిల్లల్లో శరీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం అలవడేవి. రోజుకు కనీసం గంట వ్యాయామం చిన్నారులకు చాలా మేలు చేస్తుందని అన్నారు. పురాతన కాలంలో విల్లు విద్యకు ఎంతో ప్రాధ్యానత ఉండేదని అయితే రాను రాను మరుగున పడుతున్న ఇటువంటి క్రీడలను ప్రోత్సహించాలని, ఈ నాటికీ ఈ కళ జాతీయంగానూ, అంతర్జాతీయం గానూ క్రిడల పోటీలలోనూ ప్రవేశ పెట్టారు. అధునిక ప్రపంచంలో, ప్రపంచ వ్యాపితంగా ఈ విలువిద్య ఈ నాటికీ ఎంతో ప్రఖ్యాతి వహించిందని గుర్తుచేశారు . అయితే ఆర్చరీ(విలు విద్య) లో ఉత్సాహం ఉన్నవారిని గుర్తించి తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తున్నామని రాబోయే రోజులో జాతీయంగానూ, అంతర్జాతీయ స్థాయిలో మానుకోట జిల్లా నుండి ఆర్చరీ(విలు విద్య) లో సత్తా చాటడమే లక్యంగా ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని వారం రోజుల పాటు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది.దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు ,నైపుణ్యం అవసరం. దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం. మార్పు రావాల్సింది యువతలో, మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను ,శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు గంజాయి,డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేసారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్య సాధన కోసం కృషి చేస్తే అనుకున్న స్థాయిని తప్పకుండా చేరుకుంటారని చెప్పారు. ఇప్పుడు యువత ప్దరులు పట్టకుండా ఉండడం కోసం సాదుల ముత్తయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత ఆర్చరీ శిక్షణ శిభిరాన్ని ఎసిపి సాదుల సారంగపాణి ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు . ఆర్చరీ కోచ్ పుట్ట శంకరయ్య మాట్లాడుతూ ఇప్పటికే తను ఖమ్మం జిల్లా నుండి జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నేషనల్ కూడా ఆడిన పిల్లలు ఉన్నారని భవిష్తులో తన స్వంత జిల్లా మహబూబాబాద్ నుండి కూడా విలు విద్య లో మరింత ఎత్తుకు ఎదిగి ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్నదే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని , అందుకు నేటి యువత కు శీతల్ దేవి ఒక భారతీయ పారా-ఆర్చర్ (విలుకత్తె), ఆమె చేతులు లేకుండానే కాళ్లతో విలువిద్యలో ప్రపంచ రికార్డులు సృష్టించి, పారాలిం పిక్స్‌లో పతకం గెలిచి, అర్జున అవార్డు పొందిన అసాధారణ క్రీడా కారిణి, ఆమె పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకం అని నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోని ఆర్చరీలో రాణిం చాలని అన్నారు. ఈ కార్యక్రమలో ట్రస్టు నిర్వాహకులు బాల్ బ్యాట్ మెంటన్ క్రీడాకారుడు సాదుల ప్రకాష్ , ప్రముఖ వ్యాపా రవేత్త శ్రీరంగం మురళి కృష్ణ, జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు,ము ల్లంగి ప్రతాప్ , మాదవపెద్ది శశి వర్ధన్ రెడ్డి,జాతి ఖోఖో క్రీడాకా రుడు బొడ్డుపల్లి ఉపెంద్రం, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది తుంపిళ్ల శ్రీనివాస్, హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కేదాసు వాసుదేవ్, మర్నేని రఘు ,కొమ్మినేని రవీందర్ ,చందా గోపి, శిరంశెట్టి రఘు , బోనగిరి గిరిధర్ గుప్త ,సాదుల ఉపేందర్ ,సాదుల రఘువీర్ ,నూకల బాలకృష్ణ రెడ్డి,హరికృష్ణ రెడ్డి , తుంపిల్ల కావ్యన్, విలు విద్య కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.



# సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం

### -సోదర భావంతో పండగలు జరుపుకోవాలని
### -మదర్స్ ల్యాప్ హైస్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** వివిధ రకాల పండుగలు, వేడుకలు, సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టి నిల్లు భారతదేశమని మదర్స్ ల్యాప్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొనివనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి ఉత్సాహంగా పండుగ వేడుకలు జరిపారు. విద్యార్థినులు స్కూలు ప్రాంగణంలో ముగ్గులు వేసి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అబ్బాయిలు గాలి పతంగులు తయారు చేసి పాఠశాల ఆవరణలో ఆనందంతో పతంగులు ఎగ రవేశారు. కొత్త పంటల ధాన్యాలను ఉపయోగించి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీపి పదార్థాలతో కూడిన పొంగల్ తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ మనమం దరం సోదర భావంతో కుల మతాలకతీతంగా అన్ని పండుగలు జరుపుకోని ఐకమత్యాన్ని చాటాల న్నారు. సంక్రాంతి పండుగ గొప్పదనం గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇతర పోటీల్లో పాల్గొని తమ మేధాశక్తిని పెంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన ఆత్మీయ క్రీడా సమ్మేళనం...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ 2026 ఆత్మీయ క్రీడా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు రోజులపాటు సుమారు 100 మంది క్రికెట్ క్రీడాకారులు ప్రతి సంవత్సరం లాగానే సుభాష్ కాలనీ క్రీడా మైదానంలో ఆత్మీయ క్రీడా సమ్మేళనంలో పాల్గొని విజ యవంతంగా ముగించుకున్నారు సుమారు 100 మంది క్రీడాకారులు ఆరు టీంలుగా పాల్గొని స్నేహభా వంతో క్రికెట్ ఆడి వారి అన్యోన్యతను పంచుకొని ఘనంగా క్రీడలు ముగించుకున్నారు మొత్తం 6 టీంలు మహానీయుల పేర్లతో టీంలు సెలెక్ట్ చేసుకుని వందమంది క్రీడాకారులు రెండు రోజులు క్రికెట్ ఆడారు. ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి పండుగ

### - ముగ్గులు గంగిరెద్దులు పథంగుల పోటీలతో ఐక్యతను పెంచుతాయి
### - మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం)**
సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి పండుగ అని, ముగ్గులు, గంగిరెద్దులు, పతంగుల పోటీలతో ఐక్యతను పెంచుతాయని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 29 వ వార్డు అమ్మ వారి పార్క్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మాజీ ఎంపి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పాల్గొని విజేతలకు బహుమతులు అందించి నిర్వాహకులను సన్మానించి అభినందిం చారు.ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నంగా నిలుస్తుందని, పెద్దఎత్తున ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రస్తుతం సమాజంలో ఆవిష్కరింపబడుతున్న అంశాలను మహిళలు చూపారని అభినందించారు. గంగిరెద్దుల విన్యాసాలను వీక్షించి బాలబాలికలకు పతంగులు అందించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. కనుమరుగు అవుతున్న సంప్రదాయాలను వెలుగులోకి తెచ్చిన నిర్వాహకులను సన్మానించి అభినందిం చారు.మొదటి బహుమతి విజేత శివమ్మ, రెండవ విజేత సిరి, మూడవ విజేత సుజాతలకు నిర్వాహకులు ఇచ్చిన బహుమతులు రూ.10వేలు, రూ.5వేలు, రూ.2500లతో పాటు రావుల ప్రత్యేకంగా కుంకుమ భరణిలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, నిర్వాహకులు కె.రమేష్ చంద్ర, సత్యనారాయణ రెడ్డి, మారం బాలేశ్వ రయ్య, రామచంద్రారెడ్డి, పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, చీర్ల రాజేందర్, నాయకులు అమరేం దర్, ఎండి.గౌస్, నందిమల్ల రమేష్, సయ్యద్ జమీల్, కిషోర్ కుమార్ రెడ్డి, బాలు నాయుడు, ఖాదర్, వహీద్, ముద్దుసార్ పాల్గొన్నారు.

# హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన నిరాడంబరుడు లాల్ బహదూర్ శాస్త్రి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం)**
స్వాతంత్ర సమరయోధుడు, తెల్ల విప్లవాన్ని ప్రారంభించి హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన నిరాడంబ రుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొని శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ బహుదూర్ శాస్త్రి స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని ఎన్నో మార్లు జైలు శిక్షను అనుభవించారని గుర్తు చేశారు.ఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ఇటు రైతుల్లో, అటు సైన్యంలోనూ స్ఫూర్తి నిచ్చిన వ్యక్తి మనకందరికీ ఆదర్శం అవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్య క్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, తిరుపతయ్య గౌడ్, బి.కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ వేస్ట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కాప్రా, జనవరి 11 ( నినాదం ) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ భవాని నగర్ కాలనీలో నిర్వహించిన ఈ వేస్ట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, భవాని నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, టేకులపల్లి రామ్ చందర్, ఎస్ఎఫ్ఏ యాకస్వామి, ఎస్ఎఫ్ఏ హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రంగోలి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 11 ( నినాదం ) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని చండీయా నగర్ లో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హమాలీ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రదానం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి సానుకూల సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ మహిళలకు వేదిక కల్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ రంగోలి పోటీల్లో అనేక మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగోలీలతో ఆకట్టుకున్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లింగం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మణికొండ రెడ్డి ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజేంద్రనగర్ జనవరి 11 నినాదం :** మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్--2026 ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం పంచవటి కాలనీలోని కమిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు రెడ్డి సంఘం నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,రామకృష్ణ రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్ ,ఉపేంద్ర రెడ్డి టీఆర్ఎస్ నాయకులు, బాల్ రెడ్డి , శివారెడ్డి , రెడ్డి సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కందడ శ్రీకాంత్ రెడ్డి కార్యదర్శి, శ్రీపతి రెడ్డి , రామసుబ్బా రెడ్డి, రామ్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, శరత్ రెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మణికొండ రెడ్డి సంఘం సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తుందని వారు అన్నారు.

## జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 11 ( నినాదం ) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ ఓల్డ్ విలేజ్‌లోని సిడిఎస్ భవనం లో నూతనంగా ఏర్పాటు చేసిన సిడిఎస్ జిమ్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేటి యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని, ఇలాంటి జిమ్‌ల ఏర్పాటు ద్వారా ప్రజలకు ఆరోగ్యకర జీవనశైలి అలవడుతుందని అన్నారు. నాచారం ప్రాంత ప్రజలకు ఈ జిమ్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేట ర్ నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడల మల్లికార్జున గౌడ్, టేకులపల్లి రామచందర్, పోగుల వెంకటరమణారెడ్డి, ఊట్కూరి రాజేష్ గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్




**రాజేంద్రనగర్ జనవరి 11 నినాదం :** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు . ఆదివారం శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కాళీ మందిర్ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి 300 మంది తమ అనుచరులతో తెలంగాణ భవన్ కు తరలి వెళ్లారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి సమక్షంలో మాజీ మేయర్ లతప్రేమ్ గౌడ్ దంపతులకు బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు



**అల్వాల్, జనవరి11 (నినాదం) :** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానములో నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవములలో భాగంగా ఆదివారం కూడారై ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. 108 గంగాళాలలో వివిధ రకాల పాయసం, పాలు, వెన్న వంటి తీపి పదార్థాలను స్వామివారి ముందు సమర్పించడం కుడారై ప్రత్యేకత. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు మాట్లాడుతూ 108 గంగాళలో స్వామివారికి ప్రసాదం ఆరగింపు చేస్తారు. కూడారై అనేది ధనుర్మాసంలో నిర్వహించే ఒక ప్రత్యేకమైన వైష్ణవ ఉత్సవం. తిరుప్పావైలోని 27వ పాశురం (కూడారై') ప్రాముఖ్యతను వివరిస్తూ పూజలు చేస్తారు. ఈ రోజున గోదాదేవి శ్రీ రంగనాథ స్వామివారిని ఆరాధిస్తూ, 108 గంగాళాలలో వివిధ రకాల తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించడం ద్వారా స్వామివారి అనుగ్రహాన్ని పొందుతుంది అని తెలియజేశారు. అనంతరం ఆలయ ఈఓ రవీందర్ మాట్లాడుతూ ధనుర్మాస ప్రత్యేక సేవలలో భాగంగా ఆదివారం జరిగిన కూడారై ఉత్సవం లో భాగంగా శ్రీవారికి సుమారు 500 గిన్నెల్లో ప్రసాదం నివేదన చేసి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ కుడారై ప్రసాద వితరణ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపు

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో 8.74 లక్షల రూపాయలతో నూతనంగా అభివృద్ధి చేసిన పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డివిజన్ కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కుల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించవచ్చని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, అధ్యక్షులు నార్ల కంటి కుమార్, ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, సంయుక్త కార్యదర్శి కె. కవికాజ్, ఈశ్వర్ రావు, భాస్కర్ నాయుడు, కోశాధికారి సింగం ధర్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వెంకటేశ్వరరావు, కె.రాజు, సంక్షేమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కెపి.వినయ్, నార్ల కంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ హరీష్, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలకు సాయికిరణ్ ఎంపిక



**కొడంగల్, జనవరి,11 (నినాదం) :** జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సాయి కిరణ్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 13 న కర్ణాటకలోని మంగళూరు వద్దగల అల్వాస్ కళాశాలలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ జాతీయ స్థాయిలో సాయికిరణ్ పాల్గొననున్నట్లు తెలిపారు. కొడంగల్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్వాల సాయికిరణ్ బిఎస్సీ, ఎంపిసిఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడని ప్రిన్సి పాల్ అన్నారు. అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవ్వడం పట్ల కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు సాయికిరణ్‌ను అభినందించారు.

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు సమస్య పరిష్కారం



**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295 డివిజన్ బౌరంపేట్ డాలర్ మీడోస్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణంపై రెండు వర్గాల మధ్య నెలకొన్న సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గత నెలలో కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి రెండు వర్గాల వారిని సమన్వయం చేసి చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఈ క్రమంలో నేడు డాలర్ మీడోస్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి వి వి ఎస్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి, కావలి చంద్రయ్య, లడ్డు (ప్రవీణ్ ),మల్లికార్జున్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శనీయం

**మాజీ తొలి మేయర్ మేకల కావ్య**





**జవహర్ నగర్, జనవరి 11 (నినాదం):** వడ్డే ఓబన్న పోరాటపటిమ నేటి తరానికి, ఆదర్శనీయమని బ్రిటిష్ పాలకులను గడగడ లాడించిన గొప్ప పోరాటయోధుడు వడ్డే ఓబన్న నేనని యువత ఆయన అడుగు జాడల్లో పయనించి తమ హక్కులను సాధించుకోవాలని మాజీ మేయర్ మేకల కావ్య పిలుపునిచ్చారు. వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ లోని చెన్నాపురం చౌరస్తాలో జవహర్ నగర్ వడ్డే ఓబన్న సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేకల కావ్య హాజరై మాట్లాడుతూ వడ్డెరలంతా చదువుతోపాటు రాజకీయాల్లో రాణించాలని సైరా నరసింహారెడ్డి వద్ద సైన్యాధ్యక్షుడుగా పని చేసిన ఓబన్న వీరోచిత పోరాటం ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఓబన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టి జయంతి వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అనంతరం ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సరిత, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు లలిత యాదవ్, సాయి, రవి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండలు ముదిరాజ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, సుబ్రమణ్యం ,సతీష్ గౌడ్, సుధాకర్ చారి, ప్రసాద్ గౌడ్, స్థాపకుడు మహేష్, రాము, నాయకులు వెంకటేష్, ఎల్ల స్వామి, రాజయ్య, విష్ణు, కవితలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసరలో ఘనంగా జ్ఞానమాల

**అణగారిన వర్గాలకు సమానత్వం అందించిన మహనీయుడు**

**అంబేద్కర్: శ్రద్ధ, స్ఫూర్తి కళాశాల ఎండి మధార్**



**కీసర సర్కిల్, జనవరి 11, (నినాదం) :** సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్ లేకపోతే ఈ దేశం చీకట్లో మగ్గేదని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి. మధార్ పేర్కొన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండి. మధార్ మాట్లాడుతూ, కోట్లాది మంది అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి, అక్షరాన్ని ఆయుధంగా మలిచిన మహనీయుడు డా. అంబేద్కర్ అని కొనియాడారు. కుల రక్కసి చీకట్లను చీల్చి భారత ప్రజలకు సమానత్వం, ప్రజాస్వామ్యాన్ని అందించిన యోధుడు అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో జ్ఞానమాల కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సుమారు 580 మంది కళాశాల విద్యార్థులతో కలిసి కార్యక్రమానికి హాజరైన ఎండి. మధార్, అంబేద్కర్ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నాయని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడంతో కీసర ప్రధాన చౌరస్తా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈకార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథికి అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా మండల కమిటీ పోలీసుల సహకారంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు తాళ్ల కిరణ్, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధ్యాపక బృందం, నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం

**సర్పంచ్ ఎన్నికల్లో దౌర్జన్యం చేసి గెలిచారు**

**బిబస్తీదవాఖానాలు మూతపడ్డాయి**

**బికమిషన్ల కక్కుర్తి తో నాణ్యత లేని పనులు కొనసాగిస్తున్నారు**

**కొడంగల్ అభివృద్ధి కి రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు**

**కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు**

**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి**



**కొడంగల్, జనవరి,11(నినాదం) :** త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కొడంగల్ లో అత్యధికంగా బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని, కొడంగల్,కోస్గి మున్సిపాలిటీ లలో గులాబీ జెండా ఎగురవేస్తాం అని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని బిఆర్ ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు,ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి గ్రామాల్లో విపరీతంగా డబ్బులు పంచి, ప్రజలను ప్రలోభపెట్టి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని, నైతికంగా మాత్రం బిఆర్ ఎస్ అభ్యర్థులదే గెలుపు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొడంగల్ లో 50 పడకల ఆసుపత్రి చేసి, డయాలసిస్ కేంద్రం ఓపేన్ చేసి, అందుబాటులో వైద్యులను పెట్టి, వైద్యం అందించామన్నారు. ముఖ్యమంత్రి పాలిస్తున్న ఇప్పుడు ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని, సరిపడా మెడిసిన్ అందడం లేదని ఎద్దేవా చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అందుబాటులో వైద్యం,వైద్యులు ఉండాలని, తమ పాలనలో గ్రామాల్లో బస్తీ దవాఖానాలు కట్టించామని, నేడు ముఖ్యమంత్రి పాలనలో బస్తీ దవాఖానా లు మూతపడ్డాయని, మూతపడిన బస్తీ దవాఖాలు తెరిచి, వైద్యులను ఉంచి, గ్రామీణ ప్రజలకు వైద్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. 100 కోట్ల రూపాయల తో కొడంగల్ మున్సిపల్ అభివృద్ధి చేశామని, రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత కొడంగల్ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల, మెడికల్ కాలేజీ,లో కోసం కొడంగల్ లో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి హకీంపేట కు తరలిస్తూ కొడంగల్ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కొడంగల్ ఉన్న అగ్ని మాపక కేంద్రంతో పాటు మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు హకీంపేట కు తీసుకుపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు భూసేకరణ చేసి అప్పాయి పల్లి రైతులకు ఒకతీరు, ఫార్మా కంపెనీ ఏర్పాటు లగచర్ల లో భూసేకరణ చేసి అక్కడి రైతులకు ఇంకోతీరు నష్టపరిహారం అందించారనీ, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో నష్టపరిహారం అందివ్వడంలో వ్యత్యాసం చూపడం సరికాదన్నారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న పనుల్లో నాణ్యత లేదన్నారు. కమిషన్ల కోసం నాణ్యత లేని పనులు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రైతుభరోసా,రైతుబుణ మాఫీ చేయడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారనీ ఎద్దేవా చేశారు. గ్రామాల్లో బిఆర్ పార్టీ నాయకులను,కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనీ, ప్రలోభాలకు లొంగిపోతే కేసులు నమోదు చేస్తున్నారనీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సరికాదని కాంగ్రెస్ నాయకులకు చురకలంటించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కేసులు పెట్టిన, ఎవరూ భయపడవద్దని, బిఆర్ ఎస్ లీగల్ సెల్ ద్వారా న్యాయం పొందుతామని, అందరికీ అందుబాటులో ఉంటానని బిఆర్ ఎస్ శ్రేణులకు భరోసానిచ్చారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించుకునేందుకు, నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ కొడంగల్ మండలాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,ముదిగండ్ల కృష్ణ, మధుసూదన్ యాదవ్, దయాకర్ రెడ్డి, భీం లు,కోట్లమైపాల్,ఎరన్ పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు**





**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో, వారి సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు పిడబ్ల్యూజే (హెచ్ -143) నూతన కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ శ్రీ కెపి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు లను వేర్వేరుగా ఆదివారం వారి నివాస కార్యాలయం వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ ౼143) కుత్బుల్లాపూర్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ లు అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని, ప్రజా సమస్యలను వెలికితీయడంలో వారు నిరంతరం శ్రమిస్తారని కొనియాడారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ భేటీలో పాల్గొన్న వారిలో యూనియన్రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శులు జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి. శివ, నిరుడి శివ, రవీందర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## కళాకారులకు భరోసానిప్పించండి

**గురునాథ్ రెడ్డిని కలిసిన జానపద కళాకారులు**

**కొడంగల్, జనవరి,11(నినాదం) :** తెలంగాణ జానపద కళాకారు ఓలకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలని కొడంగల్ లో తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డికి జానపద కళాకారులు వినతిపత్రం అందజేశారు. వీధినాటకం ఉపాధ్యాయులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, జీవిత బీమా కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. త్వరలో సీఎం వద్దకు కళాకారులను తీసుకువెళ్లి భరోసా ఇప్పించేందుకు కృషి చేస్తానని గురునాథ్ రెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ మేరకు వీధి నాటకోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య వీధినాటక ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య కోశాధికారి అన్నారం రాములు ప్రతినిధులు కొత్తూరు వెంకటయ్య జనగాం రాములు గోపాల్ కథలమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## రెండేళ్లలో వనపర్తి పట్టణాభివృద్ధికి
# రూ.897 కోట్లు మంజూరు

*- వనపర్తి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే*

*- రూ.60 లక్షలతో వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి*



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :**
కేవలం రెండు సంవత్సరాల్లోనే వనపర్తి పట్టణ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ రూ. 807 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రెండు కోట్ల 50 లక్షలు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించి పట్టణంలో అధునాతన వీధి దీపాల ఏర్పాటుకు రూ.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం వీధిదీపాలు ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణాన్ని రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.కోటి 23 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ.20 లక్షలను వీధి దీపాల ఏర్పాటుకు కేటాయించి నేడు వీధిదీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ యూనూస్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట రహదారుల వెంట చెట్లకు క్రమ సంఖ్య



**ఖానాపురం జనవరి11 (నినాదం) :**
ఖానాపురం మండలం ధర్మరావుపేటలో రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్ల అక్రమ నరికివేతను నివారించడానికి రంగులు, క్రమసంఖ్య వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ మాద్రాజు వెంకన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మరావుపేట గ్రామ సరిహద్దులోని ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లు అక్రమ నరికివేతకు గురికాకుండా , చెట్లకు ఆకర్షణీయమైన రంగులు వేసి క్రమ సంఖ్యలు వేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు ఆహ్లాదాన్ని కలిగించేలా , గ్రామానికి పచ్చదనాన్ని పంచుతున్నాయన్నారు. అట్టి వృక్ష సంపదను కాపాడుకుంటేనే భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూములలోని చెట్లను కాపాడటానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, గ్రామ ప్రజలు జంగిలి భిక్షపతి, కత్తాల వెంకటేశ్వర్ రావు, జంగిలి వెంకన్న, కెల్లపు సత్యం, చిడిమిండ్ల మోహన్ రావు, లొంక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**డోర్నకల్/మరిపెడ జనవరి 11(నినాదం):**




పోయిన సెల్ ఫోన్ ను వెతికి పట్టుకుని పోలీసులు ఆదివారం బాధితునికి అప్పగించారు.మరిపెడ సెకండ్ ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపాలిటీలోని అంగడి బజార్ లో మరిపెడ మున్సిపాలిటీకి చెందిన సహదేవుడా నాగేష్ కూరగాయలు కొనుగోలు చేస్తూ ఫోన్ మర్చిపోయి ఇంటికి రావడం జరి గింది. ఫోన్ మర్చిపోయినా అని తెలుసుకున్న బాధితుడు,మార్కెట్ కెళ్ళి తిరిగి చూడగా ఫోన్ కనిపించలేదు.వెంటనే బాధితుడు మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదు దారుడి నుండి పోలీసులు ఐఎంఈఐ నెంబర్ తీసుకుని సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ట్రాక్ చేసి పట్టుకున్నారు. అనంతరం బాధితుడికి అప్పగించారు.కానిస్టేబుల్ నాగేశ్వరరావు ను ఎస్సై అభినందించారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

## క్రీడలు ఐక్యతను స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి11(నినాదం):**
క్రీడలు ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఆజాద్ హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిపిఎల్ 16 క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, సాయినాథ్, మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ కర్రె స్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ శ్యామల, సాయి రెడ్డి, శేఖర్ గౌడ్, వేణు, మన్యం, చిన్న ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య, మజీద్, విశ్వరూపం, సహదేవుడు మధు, రవీందర్, యాదవ్ మూర్తి, సాయి, నిఖిల్ గౌడ్, వసంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా పనిచేద్దాం
## గ్రామాన్ని ప్రగతి పథంలో నిలబెడదాం

**ఒకే ఒక సంవత్సరంలో మున్ననూర్ గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం - ఉదయపు నడకలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం)**
గ్రామాల్లో ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా పనిచేస్తే గ్రామం త్వరితగతిన సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల గ్రామాల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులకు ఓటు వేసిన, వేయని గ్రామస్తులందరూ మనవారేనని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన చెప్పారు.పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామంలో నిర్వహించిన ఉదయపు నడకలో ఆయన అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని వీధుల గుండా పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడారు.పలు సమస్యలను అక్కడే అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం చేయాలంటూ సూచించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ పాఠశాలను బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఇందుకుగాను గ్రామంలో పాఠశాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తరపున కోటి రూపాయలను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి పక్క భవన నిర్మాణం, పల్లె ధావకాన ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం,మురికి కాలువల నిర్మాణం, విద్యుత్ సమస్యల పరిష్కారం, గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామం నుంచి





ఏదుట్ల, కాశీంనగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణం, గ్రామంలోని శివాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటు, గ్రామానికి రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటు, ఇందిరా కాలనీలో ప్లాట్ల సమస్య పరిష్కారం, గ్రామంలోని కుల సంఘాలన్నింటికీ సామూహిక భవనాల ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో నెలకొనే సమస్యలన్నీ తనకు తెలుసునని, గ్రామ సర్పంచ్ పదవి దగ్గర నుంచి ఎంపీటీసీ, ఎంపీపీ, ప్రస్తుతం ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని ఆయన చెప్పారు.తన సొంత గ్రామం మంగంపల్లిలో పూర్తి అభివృద్ధి సాధించామని, తన సొంత గ్రామం లాగానే మున్ననూరు గ్రామాన్ని సైతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా తను కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.గత పాలకుల విషయం మనకు అవసరం లేదని, గతం గురించి మాట్లాడుకోవడం అనవసరమని, ముందు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరం ముందుకెళ్లాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు. ప్రస్తుతం గెలిపించిన సర్పంచులు, వార్డు సభ్యులందరూ గ్రామానికి పెద్ద జీతగాడులా పనిచేసి గ్రామాన్ని సర్వోతోముఖాభివృద్ధి సాధించేలా చూడాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మున్ననూర్ గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మమత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, గోపాల్ పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సత్యం, గ్రామ అధ్యక్షుడు ధీర మల్లు, యూత్ అధ్యక్షులు శశికుమార్, గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలి

**మిర్యాలగూడ జనవరి 11 నినాదం:**
సర్పంచులుగా గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి యాదవ సంఘాలకు మంచి పేరు తేవాలి. ఆదివారం స్థానిక యాదవ సంఘం భవనంలో మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ సర్పంచులుగా గెలుపొందిన యాదవ సర్పంచుల కు ఉపసర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బట్టు రమాదేవి వెంకట్ యాదవ్, సర్నాల వెంకన్న యాదవులు మాట్లాడుతూ కాలమానినీ యాదవుల ఐక్యత కోసం పనిచేస్తుందని ఇంతమంది యాదవులను ఒకే దగ్గర సేకరించి కాలమానినీ రూపొందించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ కీలకపాత్ర పోషించాలని,అలా పోషించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అఖిలభారత యాదవ సంఘం జంగా లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానినీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన



కార్యదర్శి పిన్ని పోయిన శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు జడ రాములు, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్య యాదవ్, డిబిఆర్ యాదవ్ , కట్టెబోయిన లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, చిర్ర మల్లయ్య కలికినబోయిన కోటయ్య, గంగుల బిక్షం, బచ్చనబోయిన మహేష్, బొమ్మనబోయిన శ్రీనివాస్, చెవుల రాము, వెంకట్ రాములు,చిమట శ్రీను, పుట్టపాక శ్రీనివాస్, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు చిలుకల అబ్బులు, గుడిపాటి రవి, పొన్నబోయిన మధు, పగిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీ షర్ట్ లు బహుకరించిన నాగేంద్రబాబు

**కోదాడ,జనవరి11(నినాదం):**
క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తానని ఖానాపురం 5వ వార్డు మెంబర్ శీలం శ్రావణి నాగేంద్రబాబు అన్నారు . అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామంలో ఆదివారం గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామంలోని నాలుగు టీమ్లకు 16 వేల రూపాయల ఖర్చుతో టీ షర్ట్ కిట్లను అందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు క్రీడాకారులు ఉన్నారని ప్రభుత్వం వారిని గుర్తించాలని వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ బోల్లికొండ జయరాజ్, మాజీ సర్పంచ్ ఐ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు క్రీడాకారులు ఉన్నారు

# శివన్న గూడెం రిజర్వాయర్ పనులను అడ్డగింత

- కన్నతల్లి లాంటి ఊరుని వదులుకున్నాం
- కనికరం చూపని ప్రజా ప్రభుత్వం
- ఆందోళన చేస్తున్న భూ నిర్వాసితులు

**గమునుగోడు, జనవరి 11 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం లో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న, రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డి గూడెం ముప్పు గ్రామస్తులు ఆదివారం రెండో రోజు అడ్డుకున్నారు. నివాసాలు భూములు వదిలి ఏడాది కాలం గడుస్తున్న ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ఊరిని వదులుకున్నామని కనీసం మాపై కనికరం కూడా చూపడం లేదని ఆరోపిస్తూ పనులను నిలిపివేయించారు. తమకు నష్టపరిహారం అందించే వరకు





ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, సంవత్సరం క్రితం నర్సిరెడ్డి గూడెం భూనిర్వాసితులకు అధికారులు మభ్యపెట్టి గ్రామాన్ని ఖాళీ చేయించారని, నేటికీ ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్ అండ్ ఆర్ తో పాటు ప్లాట్లు ఇవ్వలేదని పూర్తిస్థాయిలో అందించిన తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, ప్రాజెక్టు పనులు జరగకుండా యంత్రాలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం రావలసిన బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. చేయని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పనులను ఎక్కడికి అక్కడే ఆపివేస్తామని హెచ్చరించారు.

## గ్రామ దేవతల వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :**
వనపర్తి పట్టణంలోని నాగవరంలో ఉన్న కోట మైసమ్మ భూలక్ష్మి మాత ఆలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న పోరాట పటిమ ఆదర్శం
### ప్రొఫెసర్ కోదండరాం

**నర్సంపేట జనవరి 11(నినాదం):**



వడ్డే ఓబన్న పోరాట పటిమ ఆదర్శమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోవడ్డెర ఓబన్న 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం నర్సంపేట –పాఖాల రోడ్డులో గల ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని తెలిపారు. కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో ఓబన్న జన్మించారని, శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలవారికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసి చైర్మన్ ఓర్సు తిరుపతి వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదు
### బీసీ సంఘ కాటారం డివిజన్ అధ్యక్షుడు తిరుపతి



**మహదేవపూర్ జనవరి 11,(నినాదం):**
బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ బీసీ సంఘం అధ్యక్షుడు సముద్రాల తిరుపతి హెచ్చరించారు. ఆదివారం మహదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను చిల్లర గాళ్లు అనడం ఎంతవరకు సమంజసం అని ఇది కేవలం ప్రాంతీయ సమస్య కాదని ఇది రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ఆర్థిక మానవ హక్కుల సమస్య అని అన్నారు. కొంతమంది బీసీ నాయకులు బీసీలు అవమానపడేలా మాట్లాడడం సూచనీయమని ఇది బీసీల ఆత్మగౌరవం పై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని నిజమైన బీసీలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. మరో బీసీ నాయకుడు నాగుల సంతోష్ , వెన్నంపల్లి మహేష్ లు మాట్లాడుతూ 2018లో కొంతమంది అధికారుల తప్పిదం వల్ల రెడ్ కులస్తులకు గాండ్ల కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి బీసీ కమిషన్ ఇప్పటికే 2010లోనే సర్టిఫికెట్ రద్దు చేయాలని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రెడ్డి గాండ్ల కులస్తుల వ్యవహారం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సత్య నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 20 25 లో రేగొండ మండలానికి చెందిన తోటపల్లి సావిత్రి గాండ్ల కుల ధ్రువీకరణ తీసుకొని కాటారం మండలం గుండ్రాత్ పల్లి లో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది నిజం కాదా, రేగొండ తహసిల్దార్ వీరిని రెడ్డి గాండ్ల కులస్తులని దొంగతనంగా గాండ్ల సర్టిఫికెట్ తీసుకున్నారని ప్రెస్ మీట్లో చెప్పడం నిజం కాదా, రేగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. కొంతమంది రెడ్డి గాండ్ల నాయకులు కొత్తగా సర్టిఫికెట్లు తీసుకోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొల్లం కిషన్, వెంకన్న తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి
### సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**మిర్యాలగూడ జనవరి 11 (నినాదం):**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ఆదివారం ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హౌజిం గ్ బోర్డులోని 15వ వార్డులో ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులతోపాటు పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులు అందచేసి ఆయన మాట్లాడారు. మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని, ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేవిధంగా ప్రభు త్వం నిధులు కేటాయించాలన్నారు. మహిళల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, ఐద్వా నాయకులు పాదూరి గోవర్ధన, అరుణ, ఊర్మిళ, కౌసల్య, కరీమున్నీసాబేగం, పూలమ్మ,వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

*- ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం*

*- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి*

**మునుగోడు, జనవరి 11 (నినాదం):**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు అంతటి స్వామి గౌడ్ కు 60,000 ల చెక్కు ను. సర్పంచ్ ఉప్పల విజయ లక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ రక్షణ లక్ష్యం.. ప్రజా రక్షకున్ని చేసింది

## ఆ మేడమే మెయిన్ ఇన్స్పిరేషన్... అట్టడుగు వర్గాల ఉన్నతే లక్ష్యం

### విద్యలో రాణిస్తే నేటి యువతకు అనేక అవకాశాలు
### నినాదంతో ఎస్పీ జి సంగ్రామ్ జి పాటిల్ ముఖాముఖి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 11 (నినాదం):** ప్రాణ రక్షణే లక్ష్యంగా డాక్టర్ ను అవుదామనుకున్న తాను సమాజంలోని పౌర రక్షణ కోసం పోలీస్ అధికారిని అయ్యానని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ జి పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనతో నినాదం జరిపిన చిట్ చాట్ లో తన మనోగతాన్ని వెల్లడించారు.

**నినాదం: మీరు ఎవరినైనా ఇన్స్పిరేషన్‌గా తీసుకున్నారా ?**

నాకు మొదటినుండి బుక్స్ చదవడం జనరల్ నాలెడ్జ్ పై కొంత పట్టు ఉండేది. అది గమనించిన ఎం పి ఎస్ సి మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో డిఎస్పి మేడం మీరు ఒకసారి సివిల్ సర్వీసెస్ ప్రయత్నం చేయండి తప్పకుండా సాధిస్తారు అని నన్ను ప్రోత్సహించారు ఆమే నాకు ప్రేరణ అయ్యారు.

**నినాదం: విద్యార్థి దశలో మీరు ఏమవుదామనుకున్నారు.?**

నిస్సందేహంగా డాక్టర్ ని అవుదామనుకున్న. ఎందుకంటే మా కుటుంబంలో మూడు తరాల వారు డాక్టర్లే, ఎంబిబిఎస్ లు సర్జన్ ఇలా 18 మంది డాక్టర్లే. నేను కూడా ఎంబిబిఎస్ చదివే సమయంలో మా నాన్నగారికి డయాలసిస్ చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎంబిబిఎస్ విద్యకు విరామం దొరికింది సివిల్ సర్వీసెస్ (csc) కి ప్రిపేర్ అయ్యి పరీక్ష పాసయ్యాను.



**నినాదం: మీ లక్ష్యం ఏమిటి..?**

ఎస్పి: అట్టడుగు వర్గాల ప్రజలు, చిన్నారులు, మహిళలు, నిరుపేదలు మొదలగువారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా వారి అభ్యున్నతికి ప్రయత్నిస్తూ వారి జీవితంలో వెలుగులు నింపాలి. జిల్లాలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ ను అమలుచేయాలి అదే నా లక్ష్యం.

**నినాదం: జిల్లాలో గంజాయి నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు ?**

ఎస్పీ: గతంలో ములుగు, భూపాలపల్లి, భద్రాచలం మొదలగు జిల్లాలలో పనిచేశాను. ఆయా జిల్లాలలో ఆంధ్ర, ఒడిస్సా రాష్ట్రాల నుండి గంజాయి అధికంగా రవాణా జరిగేది. కానీ అక్కడితో పోలిస్తే నాగర్ కర్నూల్ జిల్లాలో చాలా తక్కువే అని చెప్పవచ్చు. జిల్లా కేంద్రంలో గంజాయిసేవిస్తూ పట్టుబడ్డ కొంతమంది యువకులపై కేసులు నమోదు చేసాము తదుపరి విచారణ జరుగుతుంది.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిగా నివారించాలనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఆ దిశగానే తాము పనిచేస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై నిఘా ఉంచాలి. గంజాయి, డ్రగ్స్ పై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలి. నేర, గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా నాగర్ కర్నూల్ ను మార్చటమే నా లక్ష్యం.

**నినాదం: యువతకు మీరు ఇచ్చే సందేశం ?**

ఎస్పి: ముఖ్యంగా యువత చదువుపై దృష్టి పెట్టాలి. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుత సమాజంలో చదువుకున్న యువతకి చాలా మంచి అవకాశాలు ఉన్నాయి. యువత వాటిని సద్వినియోగం చేసుకొని మంచి జీవితాన్ని గడపాలి. గంజాయి, డ్రగ్స్ లిక్కర్ మత్తు పదార్థాల వంటి వాటి జోలికి వెళ్లకుండా మంచి లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధన కోసం కృషి చేస్తూ జీవితములో ఉన్నత శిఖరాలకు ఎదగాలి.





ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలికి సాయమందిస్తూ..





# అపర భద్రాద్రి దర్శనం ప్రత్యేక దైవానుభూతినిచ్చింది

### నినాదం దినపత్రిక సిఇఓ మోహన్ పూసాల
### ఇల్లందకుంటలో కుటుంబంతో కలిసి ప్రత్యేక పూజలు

**జమ్మికుంట,జనవరి11(నినాదం):** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి గాంచిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్రస్వామిని ఆదివారం నినాదం దినపత్రిక సీఇవో మోహన్ పూసాల కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కరీంనగర్ జిల్లాకు తల మానికంగా ఉన్న సదరు దైవక్షేత్రానికి మొదటిసారిగా విచ్చేసిన మోహన్ పూసాలకు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం మోహన్ గర్భగుడిలోని సీతారామచంద్ర స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి ఇల్లందకుంట సీతారామచంద్రుని ఇతివృత్తాంతాన్ని వివరించారు. ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆయన్ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఈవో మోహన్ మాట్లాడుతూ ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇక్కడి వాతావరణం ఆధ్యాత్మికతతోపాటు ఆహ్లాదకరంగా ఉందన్నారు. భద్రాచలం ఆలయం తర్వాత అంతే ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించటం ప్రత్యేక దైవానుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాంరెడ్డి పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# మేడారం జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి

## తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగింత

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):** మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరుగుతున్న పనులను, హరిత హోటల్ క్రాస్ వద్ద జరుగుతున్న సర్కిల్ సుందరీకరణ పనులు, ఊరట్టం క్రాస్ వద్ద సుందరీకరణ పనులను, జంపన్న వాగు వద్ద దుస్తులు మార్చుకునే గదులు, స్నాన ఘట్టాల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సుధీర్ రాంనాథ్ కేఖన్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో కలిసి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. మేడారం జాతర పర్యటనలో భాగంగా జంపన్న వాగు వద్ద జాతర పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో మంత్రి సీతక్క మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి



తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఉన్నట్లు గమనించిన మంత్రి సీతక్క, వెంటనే ఆ చిన్నారిని చేతుల్లోకి తీసుకుని ఆమె తల్లిదండ్రులను గుర్తించేందుకు అధికారులను కోరారు.మంత్రి ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు తక్షణమే చిన్నారి తల్లిదండ్రులను గుర్తించారు. అనంతరం ఆ చిన్నారిని మంత్రి సీతక్క స్వయంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటన అక్కడున్న భక్తులను ఎంతగానో కదిలించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మేడారం జాతరలో చిన్నపిల్లలు, వృద్ధులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. వారిని ఎక్కడా ఒంటరిగా వదిలివేయకూడదని, ఎవరైనా తప్పిపోయినట్లయితే వెంటనే సమీపంలో ఉన్న యూనిఫాం ధరించిన పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మేడారం జాతరలో తప్పిపోయిన వారి కోసం ప్రత్యేకంగా 'మిస్సింగ్ క్యాంపులు' ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా తప్పిపోయిన వారిని త్వరగా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. భక్తుల భద్రతే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, అందరూ సహకరించి జాతరను సురక్షితంగా నిర్వహించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' టైటిల్

## పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత సాధించారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యులైన ఆయన.. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా సాగించిన సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. కరాటే, యుద్ధకళల పట్ల ఆసక్తి కలిగిన పవన్.. చెన్నైలో ఉండగానే కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేశారు. శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి వాటిని అనుసరించారు. పలు సినిమాల్లో మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు మరియు ప్రజాదరణ తీసుకొచ్చారు. జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదో డాన్) పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సె'లోని 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదుతో అందించారు. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్దిక్ మహమ్మదీ మార్గదర్శకత్వంలో పవన్‌కల్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం పొందారు. సినిమా, శాస్త్రీయ




యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రాలను అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

# బయోపిక్స్‌లో నటించాలన్నది నా కోరిక

## సంయుక్త మీనన్

'నారీ నారీ నడుమ మురారి' సినిమాలోనూ సంయుక్త ఓ హీరోయిన్‌గా నటించింది. ఇందులో శర్వానంద్ కథానాయకుడు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం విడుదలను పురస్కరించుకుని సంయుక్త శనివారం విలేకర్లతో ముచ్చటించింది. ఆమె మాట్లాడుతూ.. కామెడీ అంటే నాకు చాలా ఇష్టం. కుదిరితే మరిన్ని కామెడీ సినిమాలు చేయాలని ఉంది. ఇలాంటి కథల్లో నటిస్తున్నప్పుడు మనసుకెంతో ఉత్సాహంగా ఉంటుంది. సన్నివేశాలు చేస్తున్నప్పుడే నవ్వుకుంటుంటాం. ప్రయాణమంతా సరదా సరదాగా సాగిపోయిన అనుభూతి కలుగుతుంది. సీరియస్ సినిమాలు చేస్తున్నప్పుడైతే... సెట్‌లోకి వెళ్లడానికి ముందే ఆ పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసి, సన్నివేశానికి తగ్గట్టుగా మైండ్ సెట్‌ని మార్చుకుని నటించాల్సి ఉంటుంది. ఈ ప్రయాణమంతా కొంచెం అలసటగా అనిపిస్తుంటుంది. గతేడాది ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాలు చేశాను. 'అఖండ 2', 'స్వయంభూ', విజయ్ సేతుపతి – పూరి కలయికలోని సినిమా, 'నారీ నారీ నడుమ మురారి'... ఈ సినిమాలన్నీ నా కెరీర్‌కి ఎంతో కీలకమైనవి. కెరీర్ పరంగా తీసుకుంటున్న నిర్ణయాల్లో నేను చాలా స్పష్టతతో ఉన్నా. 'బింబిసార', 'విరూపాక్ష', 'సార్', 'డెవిల్'... ఇలా ఒకదానికొకటి భిన్నమైన కథల్ని ఎంచుకుంటూ ప్రయాణం చేస్తున్నా. భవిష్యత్తులోనూ ఇంతే. ఈమధ్య బయోపిక్స్‌లో నటించాలనే కోరిక కలిగింది. ప్రస్తుతానికి నా ముందున్న కలల సినిమా అంటే అదే. యామీగౌతమ్ నటించిన 'హక్' చూసి ఎంతో స్ఫూర్తి పొందా. ఫ్లైట్‌లో ఆ సినిమా చూస్తూ ఎవ్వరికీ కనిపించకుండా ఏడ్చాను. అంతగా ప్రభావితం చేసింది. నిజ జీవిత కథలు, అహల్యాబాయి లాంటి శక్తిమంతమైన మహిళల పాత్రలు చేసే అవకాశం వస్తే తప్పకుండా చేస్తా అన్నారు.



NINADAM CINEMA

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న 'మా ఇంటి బంగారం' టీజర్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' సోషల్ మీడియాలో రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా విడుదలైన ఈ చిత్ర టీజర్ ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ, అతి తక్కువ సమయంలోనే 20 మిలియన్లకు పైగా డిజిటల్ వ్యూస్‌ని సొంతం చేసుకుని రికార్డు సృష్టించింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.



పెళ్లి అయిన అనంతరం పల్లెటూరికి కోడలిగా వెళ్లిన సమంతకి అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి.. తన గతం ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. ప్రముఖ దర్శకుడు సమంత భర్త రాజ్ నిడిమోర్ ఈ కథను రాయగా.. నందినీ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుంది. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా పిక్చర్స్ దీనిని నిర్మిస్తోంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు.



# ఘట్టమనేని వారసుడి తొలి అడుగు ..

సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో తరం సినీ రంగంలోకి అడుగుపెడుతోంది. మహేష్ బాబు అన్నయ్య రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో శ్రీనివాస మంగాపురం అనే చిత్రంతో జయకృష్ణ తన సినీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా, ఇటీవల విడుదలైన జయకృష్ణ ఫస్ట్ లుక్ ప్రేక్షకులు, అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ఇప్పటివరకు సినిమాపై ఎక్కువగా మాట్లాడని జయకృష్ణ, తాజాగా తొలిసారి పబ్లిక్ వేదికపై భావోద్వేగంగా మాట్లాడాడు. విజయవాడలో జరిగిన సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జయకృష్ణ హాజరయ్యాడు. ఈ సందర్భంగా మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ఆద్యంతం నవ్వుల ప్రయాణంలా..

''ఆద్యంతం నవ్వుల ప్రయాణంలా సాగే సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'' అన్నారు కథానాయకుడు రవితేజ. ఈ చిత్రంలో ఫైట్లు కూడా వినోదాత్మకంగానే ఉంటాయని చెప్పారు. ఆయన.. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి నాయకానాయికలుగా నటించిన ఈ చిత్రాన్ని కిశోర్ తిరుమల తెరకెక్కించారు. సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. దర్శకులు హరీశ్ శంకర్, బాబీ, శివ నిర్వాణ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ.. ''ఈ చిత్రంలో నేను.. ఆషికా, డింపుల్ కలిసి చేసిన అల్లరి ఎలా ఉంటుందన్నది థియేటర్లలో చూస్తారు. ఈ సినిమాలో వాళ్లతో పాటు నేను అందంగా కనిపించానంటే ఆ క్రెడిట్ సినిమాటోగ్రాఫర్ ప్రసాద్ మూరెళ్లకే చెందుతుంది అన్నారు. 'దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ.. ''ఈ సినిమాకి మాస్ మహారాజా అనే ట్యాగ్ తీసేయమని రవితేజ అన్నారని సామాజిక మాధ్యమాల్లో వినిపించింది. నిజానికి ఆ పేరుకు పేటెంట్ రైట్స్ నావే. దాన్ని ఉంచాలన్నా.. తీసేయాలన్నా నన్నే అడగాలి. 'మిరపకాయ్' వచ్చినా 'మిస్టర్‌బచ్చన్' వచ్చినా ఒకేలా ఉండే వ్యక్తిత్వం రవితేజ సొంతం. సినిమా ఆడిందా.. ఊడిందా అనేది అసలు పట్టించుకోరు. తనొక స్థిత ప్రజ్ఞుడు. ఇలాంటి లక్షణం పవన్ కల్యాణ్ తర్వాత రవితేజలోనే చూశా అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787